# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 08-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:115 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఒకప్పుడు మృతదేహం వద్దన్నారు..

కార్గిల్ యుద్ధంలో తమ సైనికాధికారి కెప్టెన్ కర్నల్ షేర్ ఖాన్ ధైర్యసాహసాలు చూపించాడంటూ పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఘనంగా నివాళులర్పించారు. షేర్ ఖాన్ 26వ వర్ధంతి సందర్భంగా ఆయన దేశభక్తిని కొనియాడారు. అయితే, 1999లో ఇదే షేర్ ఖాన్ మృతదేహాన్ని స్వీకరించేందుకు పాకిస్థాన్ మొండిగా నిరాకరించడం గమనార్హం.

### ఐసీయూలో శవాన్ని ఉంచి...

పాకిస్థాన్‌లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో డబ్బు కోసం కక్కుర్తిపడి అమానుషానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. రోగి చనిపోయిన తర్వాత కూడా, ఏకంగా ఏడు రోజుల పాటు ఐసీయూలోనే ఉంచి కుటుంబసభ్యుల నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేసినట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటన ఇస్లామాబాద్‌లోని పిమ్స్ హాస్పిటల్‌లో చోటుచేసుకుంది.




## ఉగ్రవాద బాధితులను, మద్దతుదారులను

# ఒకేలా చూడలేం

### - బ్రిక్స్ వేదికగా పాక్‌పై మోదీ ఘాటు వ్యాఖ్యలు

- బ్రిక్స్ సదస్సులో పాకిస్థాన్‌పై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు
- జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించిన బ్రిక్స్ దేశాలు
- ఉగ్రవాదంపై పోరుకు కట్టుబడి ఉన్నామని సంయుక్త ప్రకటన
- 2026లో బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్
- పహల్గామ్ దాడిని ఖండించిన బ్రిక్స్
- ఉగ్రవాదం విషయంలో కొందరు తమ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం మౌనంగా ఉన్నారు
- ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక ప్రభుత్వ విధానంగా మార్చుకుంది
- ప్రధాని నరేంద్ర మోదీ

జూలై07,(నిజం చెపుతాం) ఉగ్రవాద బాధితులను, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని ఒకే తక్కెడలో తూయలేమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బ్రెజిల్‌లో జరుగుతున్న బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదానికి మద్దతిస్తున్న పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదం విషయంలో కొందరు తమ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం మౌనంగా ఉండటాన్ని కూడా ఆయన తప్పుపట్టారు.ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ దాడి నేపథ్యంలో భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పీఓకేతో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను, సైనిక స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ వైఖరిని ఎండగట్టారు.

## హైకోర్టులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# పిటిషన్‌పై విచారణ పూర్తి


02

హైదరాబాద్,జూలై07,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నమోదైన పరువు నష్టం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఆయన హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం వాదనలు ముగిశాయి. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న న్యాయస్థానం, తుది తీర్పును రిజర్వ్‌లో ఉంచింది.

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నమోదైన పరువు నష్టం కేసులో కీలక పరిణామం
- కేసు కొట్టివేయాలన్న పిటిషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు
- ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటన

# టెక్సాస్‌లో వరద బీభత్సం

- - 28 మంది చిన్నారులు సహా 80 మంది మృతి
- కళ్ల ముందే వంతెన గల్లంతు.. కెమెరాకు చిక్కిన భయానక దృశ్యాలు
- సమ్మర్ క్యాంపు నుంచి 27 మంది బాలికలు గల్లంతు
- కొద్ది గంటల్లోనే 10 అంగుళాల భారీ వర్షపాతం


02

## మహారాష్ట్ర తీరంలో

# విదేశీ బోటు


02

- రాయ్‌గఢ్ లో భద్రత కట్టుదిట్టం చేసిన పోలీసులు
- తీరానికి రెండు నాటికల్ మైళ్ల దూరంలో గుర్తింపు
- రంగంలోకి దిగిన నేవీ, కోస్ట్ గార్డ్, పోలీసు ప్రత్యేక బృందాలు
- ప్రతికూల వాతావరణంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం


02

## జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో కేంద్రం

# నిస్సహాయ స్థితిలో ఉంది

- జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నామన్న ఉపరాష్ట్రపతి
- మూడు దశాబ్దాల నాటి సుప్రీంకోర్టు తీర్పే ఇందుకు కారణమని వెల్లడి
- జడ్జి అధికారిక నివాసంలో భారీగా నగదు దొరకడం ఘోరమైన నేరమని వ్యాఖ్య
- న్యాయమూర్తులను కాపాడాలి కానీ, ఇలాంటి ఘటనలు ఆందోళనకరం అన్న ధన్‌ఖడ్

జూలై07,(నిజం చెపుతాం) జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నగదు దొరికిన కేసులో ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా న్యాయవ్యవస్థ అనుమతి లేకుండా న్యాయమూర్తిపై కేసు నమోదు చేయడానికి వీల్లేకుండా పోయిందని ఆయన అన్నారు.సోమవారం కేరళ పర్యటనలో భాగంగా కొచ్చిలోని నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ (%చీఖూూూ%) విద్యార్థులు, అధ్యాపకులతో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా జస్టిస్ వర్మ కేసును ప్రస్తావిస్తూ, ఓ హైకోర్టు న్యాయమూర్తి అధికారిక నివాసంలో అంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం 'ఘోరమైన నేరం' అని అభివర్ణించారు. "ఆ డబ్బు ఎక్కడిది? దాని మూలాలేంటి? ఒక న్యాయమూర్తి ఇంటికి అది ఎలా చేరింది?" అని ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు.

## సీఎం రేవంత్ చేతుల మీదుగా

# వన మహోత్సవం ప్రారంభం

- తెలంగాణలో ప్రారంభమైన వన మహోత్సవం కార్యక్రమం
- ఈ ఏడాది 18.03 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం
- రాజేంద్రనగర్ వ్యవసాయ వర్సిటీలో మొక్కలు నాటిన సీఎం రేవంత్
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ




హైదరాబాద్,జూలై07,(నిజం చెపుతాం) తెలంగాణలో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వన మహోత్సవం' కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 18.03 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సీఎం రేవంత్ స్వయంగా మొక్కను నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మంత్రి కొండా సురేఖ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించి, అక్కడ ఒక రుద్రాక్ష మొక్కను నాటారు. కార్యక్రమం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కూడా ఆయన ఆసక్తిగా తిలకించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది.

## తెలంగాణ కాంగ్రెస్‌లో


# కీలక నియామకాలు..

- సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ దృష్టి
- 10 ఉమ్మడి జిల్లాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌ల నియామకం
- జగ్గారెడ్డి, పొన్నం ప్రభాకర్‌లకు కీలక బాధ్యతలు


02

## కేరళలో అటవీశాఖ అధికారిణి

# సాహసం..




02

- కేరళలో మహిళా ఫారెస్ట్ ఆఫీసర్ సాహసం
- నివాస ప్రాంతంలోకి వచ్చిన 18 అడుగుల కింగ్ కోబ్రా
- కర్ర సాయంతో చాకచక్యంగా పట్టుకున్న రోషిణి
- సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియో

## ఉగ్రవాద బాధితులను, మద్దతుదారులను ఒకేలా చూడలేం

ఈ క్రమంలోనే ప్రధాని మోదీ అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ వైఖరిని ఎండగట్టారు. ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక ప్రభుత్వ విధానంగా మార్చుకుందని భారత్ ఎప్పటినుంచో ఆధారాలతో సహా ఆరోపిస్తున్న విషయాన్ని పరోక్షంగా గుర్తుచేశారు. పహల్గామ్ దాడిని ఖండించి, భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.పహల్గామ్ దాడిని ఖండించిన బ్రిక్స్ఈ సదస్సు ముగింపు సందర్భంగా బ్రిక్స్ దేశాలు 'రియో డి జనీరో డిక్లరేషన్' పేరుతో ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని ఈ ప్రకటన తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, దానికి ప్రేరణ ఏదైనా, ఎక్కడ, ఎప్పుడు, ఎవరు పాల్పడినా అది నేరమేనని, అన్యాయమని పునరుద్ఘాటించింది. సరిహద్దులు దాటి వచ్చే ఉగ్రవాదులను, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడాన్ని, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటామని బ్రిక్స్ దేశాలు ప్రకటించాయి.అయితే, ఈ సంయుక్త ప్రకటనలో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. కాగా, 2017లో చైనాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి పాక్ ఉగ్రసంస్థల పేర్లను పేర్కొనడం గమనార్హం. ఇదిలా ఉండగా, 2026లో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.

## హైకోర్టులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ పూర్తి..

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలపై బీజేపీ నేత వాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం కేసు దాఖలు చేశారు. కింది కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం, వాదనలు పూర్తవడంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు వెల్లడించింది.

# టెక్సాస్ వరద బీభత్సం...

అమెరికాలోని సెంట్రల్ టెక్సాస్‌లో సంభవించిన ఆకస్మిక వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో చిన్నారులతో సహా 80 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 27 మంది బాలికలు గల్లంతయ్యారు. వరదల తీవ్రతకు అద్దం పడుతూ, కేవలం రెండు నిమిషాల్లో ఓ భారీ వంతెనను నది మింగేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.వివరాల్లోకి వెళితే.. జులై 4న టెక్సాస్‌లో కొద్ది గంటల వ్యవధిలోనే 10 అంగుళాల భారీ వర్షం కురిసింది. ఆ ప్రాంతంలో మూడో వంతు వార్షిక వర్షపాతంతో ఇది దాదాపు సమానం. దీంతో నదులు ఒక్కసారిగా ఉప్పొంగి ఆకస్మిక వరదలు సంభవించాయి. ముఖ్యంగా కెర్ కౌంటీలో పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. ఈ ఒక్క కౌంటీలోనే 40 మంది పెద్దలు, 28 మంది చిన్నారులు మరణించినట్టు కౌంటీ షెరిఫ్ లారీ లీథా ధృవీకరించారు. గ్వాడలుపే నది ఒడ్డున ఉన్న ఓ క్రిస్టియన్ సమ్మర్ క్యాంప్ నుంచి 27 మంది బాలికలు గల్లంతయ్యారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఎన్ఎన్ నివేదికలు తెలిపాయి.మరోవైపు, కింగ్స్‌ల్యాండ్‌లోని లానో నదిపై ఉన్న ఓ రోడ్డు వంతెనను ఉప్పొంగిన వరద కేవలం రెండు నిమిషాల్లోనే పూర్తిగా ముంచెత్తిన దృశ్యాలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. ప్రశాంతంగా ఉన్న నది ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చి వంతెనను కబళించడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది.

# మహారాష్ట్ర తీరంలో విదేశీ బోటు..

మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా తీరంలో ఓ అనుమానాస్పద పడవ కనిపించడం తీవ్ర కలకలం రేపింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఆదివారం తీరప్రాంతం వెంబడి భద్రతను కట్టుదిట్టం చేసి హైఅలర్ట్ ప్రకటించారు. రేవ్‌దండా తీరంలోని కోర్లాయి ప్రాంతానికి సుమారు రెండు నాటికల్ మైళ్ల దూరంలో ఈ పడవను భద్రతా సిబ్బంది గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ పడవపై మరో దేశానికి చెందిన గుర్తులు ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా ఇది రాయ్‌గఢ్ తీరానికి కొట్టుకు వచ్చి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ సమాచారం అందిన వెంటనే రాయ్‌గఢ్ పోలీసులు, బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ (బీడీడీఎస్), క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్‌టీ) బృందాలతో పాటు నేవీ, కోస్ట్ గార్డ్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా పడవ వద్దకు వెళ్లేందుకు చేసిన ప్రయత్నాలకు ఆటంకం కలిగింది. బార్జ్ సహాయంతో పడవను సమీపించేందుకు ప్రయత్నించినా, వాతావరణం అనుకూలించకపోవడంతో వెనుదిరగాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా, ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించి జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది

ఈ ఘటనలో పలు చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, దీనిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేతులు కట్టేసినట్లుగా ఉంది. 90వ దశకంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా మేం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నాం. నేను న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని, న్యాయమూర్తుల రక్షణను గట్టిగా సమర్థిస్తాను. అనవసరమైన వ్యాజ్యాల నుంచి వారిని కాపాడాలి. కానీ ఇలాంటి తీవ్రమైన ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది," అని ధన్‌ఖడ్ అన్నారు. మార్చి 14, 15 తేదీల మధ్య రాత్రి న్యాయవ్యవస్థకు ఒక చీకటి రాత్రి అని ఆయన వ్యాఖ్యానించారు.గతంలో జస్టిస్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు, బయట ఉన్న ఓ గదిలో కాలిపోయిన నోట్ల కట్టల సంచులు బయటపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ విచారణ జరుపుతోంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు గతంలోనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సూచించారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక నియామకాలు..

తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్ఠం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక చర్యలు చేపట్టింది. సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన టీపీసీసీ, తాజాగా 10 ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఇప్పటికే నియామకాలు చేపట్టిన కాంగ్రెస్, ఇప్పుడు జిల్లాలపై దృష్టి సారించింది. ఈ నియామకాల అనంతరం ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నూతన ఇన్‌ఛార్జ్‌లతో జూమ్ వేదికగా సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన విధివిధానాలను వారికి స్పష్టంగా వివరించారు. త్వరలోనే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేతలంతా తక్షణమే క్షేత్రస్థాయిలో విధుల్లో చేరాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

# కేరళలో అటవీశాఖ అధికారిణి సాహసం..

ప్రపంచంలోనే అత్యంత విషపూరితమైన పాముల్లో ఒకటైన కింగ్ కోబ్రాను ఒక అటవీశాఖ అధికారిణి ఎంతో సునాయాసంగా పట్టుకున్నారు. కేరళలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆమె సాహసానికి నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.తిరువనంతపురంలోని పెప్పర ప్రాంతంలో ఉన్న ఒక కాలనీలోని కాలువలో భారీ కింగ్ కోబ్రాను స్థానికులు గుర్తించారు. భయాందోళనకు గురైన స్థానికులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో పరుథిపల్లి రేంజ్‌కు చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రోషిణి సంఘటన స్థలానికి చేరుకున్నారు.దాదాపు 18 అడుగుల పొడవున్న ఆ కింగ్ కోబ్రాను చూసి ఆమె ఏమాత్రం బెదరలేదు. ఒక కర్ర సహాయంతో ఎంతో నైపుణ్యంగా కోబ్రాను నియంత్రించి సంచిలో బంధించారు. ఈ దృశ్యాలను అక్కడున్న వారు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది. రోషిణి ఇలా పాములను పట్టుకోవడం ఇదే మొదటిసారి కాదని, గతంలో ఆమె 500కు పైగా పాములను సురక్షితంగా పట్టుకుని అడవిలో విడిచిపెట్టారని సమాచారం.

# హ్యూమన్ రైట్స్ కమిషన్ (హెచ్ ఆర్ సి )చైర్మన్ కు ఘన సన్మానం

డిండి జులై 07,నిజంచెపుతాం: హ్యూమన్ రైట్స్ కమిషన్ (హెచ్ ఆర్ సి) చైర్మన్ శమీమ్ అఖ్తర్ గారికి డిండి ఐ బి గెస్ట్ హౌస్ కు రావడంతో తహసిల్దార్ అంబటి ఆంజనేయులు తన సిబ్బంది తో కలిసి శాలువాతో సన్మానించి పూల మాల వేసి ఘనంగా స్వాగతం పలికారు, ఆర్ ఐ వెంకట్ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.



# ఈనెల 9న జరిగే దేశవాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- ఏఐటీయుసి జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ**

మోటకొండూరు: జూలై 07(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో ఏ.ఐ.టి.యు.సి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కొరకు ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ బిల్డింగ్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీరకాయల మల్లేశ ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు గాదె గాని మాణిక్యం ఏఐటీయూసీ మండల అధ్యక్షులు కొల్లూరు మల్లేశ గారలు సంయుక్తంగా మాట్లాడుతూ...దేశంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత వేగంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించి నాలుగు లేబర్ కోర్టులు రద్దు పరచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో మారుస్తూ కార్మికుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నూతన వ్యవసాయ చట్టాలు లేబర్ కోర్టు లాంటి శాసనాలు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాలు నరేంద్ర మోడీ సర్కారు అవలంబిస్తున్నది ధరల స్థిరీకరణ నిత్యవసర వస్తువుల ధరలు విచ్చలవిడిగా పెంచుతూ...పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ నిత్యవసర జీవిత అవసరాలను ధరలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయని అన్నారు.ఇలాంటి వినాశకర విధానాలను ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకించాలని ప్రతి కార్మికునికి కనీస వేతనము 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్ బోనస్ వర్తింపజేయాలని ప్రతి కార్మికునికి కనీస పెన్షన్ను ఐదు వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము అన్ని వాణిజ్య సంస్థలలో వారానికి 48 గంటలు అంటే రోజుకు10 గంటలు తగ్గకుండా ఉద్యోగులు పని చేయాలని ప్రభుత్వం జీవో విడుదల చేయడం వల్ల కార్మికులకు మరింత బానిసలుగా మారే కుట్ర చేస్తుందన్నారు. అన్ని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆయా జిల్లాలలో ఆయా మండల కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయి.ఈ కార్యక్రమంలో నాయకులు బోళ శ్రీను,జీవిలి పల్లి నరసింహ,బోలగాని అశోక్,బీరకాయల మధు, బొట్ల అశోక్,సిద్దుల కుమారస్వామి,చీరాల సత్యనారాయణ,బొల్ల మధు,వెంకటేష్,బోగారం పాండు,మారబోయిన హిమలష్,బోళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొలాలకు దారి పునరుద్దరణ

**- ప్రభుత్వ భూములు ఎవరు స్వాదినపర్చుకున్న చర్యలు తీసుకుంటాం - తహసీల్దార్ ఆంజనేయులు.**



డిండి జులై 07, నిజంచెపుతాం :రైతుల పొలాలకు సంభందించి దారి విడిచేందుకు ప్రభుత్వ స్థలాన్ని పక్క పొలం రైతులు విడవకపోవడంతో డిండి మండలంలోని జాల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త తండాకు చెందిన సంభంధిత పొలాల రైతులు తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేయడంతో విచారణ నిర్వహించిన అనంతరం తహసీల్దార్ ఆంజనేయులు రైతుల పొలాలకు ఇబ్బంది కలగకుండా బాటను విడవాల్సిందే నని,ఈ సందర్భంగా బాటకు అడ్డంగా పెట్టిన రాళ్లను తొలగించి, రైతులకు బాటను పునరుద్దరించారు.ప్రభుత్వ భూములను ఎవరు స్వాధీనపర్చుకున్ననూ చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు.గతంలో పొలాలకు ఉన్న బాటలు ఎవరుకూడా ఆక్రమించిననూ,బాటలను మూసివేసిననూ ఉపేక్షించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ. వెంకట్,ఎస్సై రాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారులుగా పూర్వ వీఆర్వో,వీఆర్ఏలకు మరో అవకాశం ఇవ్వాలని

**- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రికి విన్నవించిన పూర్వ అధికారులు**



ఆలేరు జూలై 7 (నిజం చెపుతాంపూర్వ వీఆర్వోలు మరియు వీఆర్ఏలకు ఎలాంటి షరతులు లేకుండా గ్రామ పరిపాలన అధికారులుగా మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం నేతలు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ,నల్లగొండ జిల్లా నాయకుడు మహమ్మద్ నజీర్ లు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి ఇప్పటికే క్వాలిఫై అయిన 3,500 మందికి గ్రామ పరిపాలన అధికారులుగా అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,అలాగే పూర్వ వీఆర్వోలు మరియు వీఆర్ఏలకు కూడా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ,వెంటనే అనుసంధాన చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి రెసిడెన్సి కాలనీ అధ్యక్షులుగా వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి ఎన్నిక

ఆత్మకూర్(ఎం)జులై 7(నిజం చెపుతాం) మండలం లో ని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన చెంగిచెర్ల లో ని శ్రీ సాయి రెసిడెన్సి కాలనీ అధ్యక్షులు గా ఎర్ర సోమిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా లింగరాజుపల్లి గ్రామానికి చెందిన నాయకులు ప్రజలు యువకులు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది వారు మాట్లాడుతూ మన గ్రామంలో పుట్టిన వ్యక్తి హైదరాబాద్ నగరంలో ని ఒక కాలనీ అధ్యక్షుడుగా ఎన్నుకోవడం వారికి మరియు మన గ్రామానికి కూడా ఎంతో గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జోక్యం తో చిన్న కందుకూరుకు రహదారి క్లియర్...

ఆలేరు జూలై 7 (నిజం చెపుతాం) గత కొంతకాలంగా బహదూర్ పేట నుండి చిన్న కందుకూరుకు వెళ్లే ప్రధాన రహదారిని ఇద్దరు రైతులు అక్రమంగా ఆక్రమించడంతో,గ్రామ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ విషయాన్ని గ్రామస్తులు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లగా,ఆయన తక్షణమే స్పందించి స్వయంగా వచ్చి తనే పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా రెండు పక్షాలతో చర్చించి,సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తూ ఆ రహదారిని క్లియర్ చేయించారు.రైతులకు నష్టం వాటిల్లినట్లైతే ఆ నష్టపరిహారం తానే ఇస్తానని ఎమ్మెల్యే బీర్ల హామీ ఇచ్చారు.ఈ పౌర హితబద్ధ నిర్ణయానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నాడు బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు,గ్రామ ప్రజలు,అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- పని గంటల పెంపు జీవో 282 ను రద్దు చేయాలి**
**- దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం మద్దతు**

పాలక వీడు జూలై 7వ తేదీ నిజం చెపుతాం న్యూస్ ఈరోజు పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం వడ్డే సైదా అధ్యక్షతన జరిగినదిఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సమ్మె సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారుకేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడ్ లుగా చట్టం చేసిందని ఈ చర్య కార్మిక హక్కులను కాలు రాసే విధంగా ఉందని వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు ఈ చట్టం వల్ల కార్మికుల సంఘం పెట్టుకునే హక్కును కోల్పోతున్నారని వెంటనే రద్దు చేయాలన్నారుకార్మికుల కనీస వేతన చట్టం అమలు చేయాలని ఆశ వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ వర్కర్లు సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారురాష్ట్ర ప్రభుత్వం పని గంటల పెంపు జీవో 242 తీసుకువచ్చిందని దీని ద్వారా కార్మికులపై పని భారం పెరుగుతుందని ఎన్నో త్యాగాలతో ఎనిమిది గంటలు పని విధానం



కార్మికులు నేడు పని ప్రారంభించే విధంగా పని గంటలు పెంచడం హేయమైన చర్య అని ఆయన అన్నారువివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు సమస్యలను పరిష్కరించటం కోసం 9న దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ వర్కులు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉ ద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మటేష్ మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య మాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి మండల నాయకులు వడ్డే సైదయ్య దొరికొండ వెంకటేశ్వర్లు నన్నే పొంగ రమేష్ మాతంగి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు

# నాగారం సబ్ పోస్ట్ మాస్టర్ బదిలీ

నాగారం జులై 07. నిజం చెపుతాం మండల సబ్ పోస్ట్ మాస్టర్ కుందూరు మంజుల సోమవారం బదిలీ అయ్యారు. దాదాపు మూడున్నర సంవత్సరాలు గా ఇక్కడ మండల ప్రజలకు సేవా అందించిన ఆమె ప్రస్తుతం సూర్యాపేట పెద్ద పోస్ట్ ఆఫీస్ కి పబ్లిక్ రిలేషన్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది అక్కడ రిపోర్ట్ చేయనున్నారు. ఈ సందర్భంగా నాగారం మండలం తో పాటు వివిధ గ్రామాలకు చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు శాలువాలు, పూలమాల లతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు సహకరించిన మండల ప్రజలకు, పోస్టల్ సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో నాగారం నూతన సబ్ పోస్ట్ మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దేవదాస్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు షేక్



జలాలు, స్వరూప,రమేష్, వెంకటయ్య, తేజ శ్రీ, సౌమ్య లత, సుమన్, లింగామల్లు, యాకుబ్ అలీ, కిషోర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు..

నేరేడుచర్ల, జులై 7 నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల పట్టణ పరిధిలోని శివాజీ నగర్ లో సోమవారంఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహింరు. ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఇంజమూరి శ్రీకాంత్ మాదిగ జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పాలకవీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య , ఎమ్మార్పీఎస్ నాయకులు ఎడవెల్లి చంద్రయ్య, నవీన్, ఇంజమూరి రాములు, జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత డప్పు సతీష్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఈ ఎస్సీ వర్గీకరణ జరిగిందన్నారు. రాబోయే తరాలకు, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉ పాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య , ప్రధాన కార్యదర్శి ఇంజమూరి



వెంకన్న , ఇంజమూరి రాజేష్ , అధికార ప్రతినిధి శంకర్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ , పోతుగంటి మధు, ఇంజమూరి అశోక్, వెంకన్న, నందిపాటి తిరుపతయ్య ఇంజమూరి ప్రవీణ్, కరుణాకర్, సతీష్ డప్పు కళాబృందం, ఇంజమూరి కళావతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పలు బిఆర్ఎస్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి.. భరోసా

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్**

తుంగతుర్తి జులై 7 నిజం చెపుతాంతుంగతుర్తి మండలం లో అన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబాలకు చెందిన పరాల ముత్తయ్య. కాట్ల ఉపేందర్ కుటుంబాలను పరామర్శించిన అనంతరం వెంపటి గ్రామ మాజీ సర్పంచ్ తునికి సాయిలు కుటుంబం. మానాపురం గ్రామ అధ్యక్షులు బానోతు సుధాకర్ కుటుంబాన్ని అక్కడనుండి రావులపెల్లి మాజీ వార్డు మెంబర్ చింతకుంట్ల వీరన్న కుటుంబాన్ని పరామర్శించి అన్ని కుటుంబాలకు అండగా ఉంటానని భవిష్యత్ లో అందరికి మంచిరోజులు వస్తాయని భరోసా నింపారు. ఈ కార్యక్రమం లో తుంగతుర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య. మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్.. కేతిరెడ్డి గోపాల్ రెడ్డి. లాకావత్ దశరద. కొండగడుపుల నాగయ్య. గాజుల యాదగిరి. దొంగరి శ్రీనివాస్. బెడదారాములు. ప్రవీణ్.



శేఖర్. దాసు.. గోపగాని రమేష్. తడకమళ్ల రవికుమార్.గోపగాని శ్రీనివాస్ గోపగాని వెంకన్న. పూర్ణ నాయక్. విజయ్ నాయక్. లాకావత్ శ్రీను నాయక్. చింత కుంట్ల మనోజ్. సురేష్. బొజ్జ సాయికిరణ్. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ పరిదిలో పరిసరాలను- పరిశుభ్రంగా ఉంచుతాం...

నేరేడుచర్ల, జులై 7(నిజం చెపుతాం న్యూస్): మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికల భాగంగా 35వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 07.07.2025 సోమవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 15వ వార్డులోని ఆటోనగర్ యందు డెంగ్యూ %ಂ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీయించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సంభావన సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ లకు గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా, ఆర్.పి లు సర్వే నిర్వహించటం జరిగినది. 15వ వార్డు ఆటోనగర్ యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు



దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆర్.ఓ. జి. శ్రీనివాస రావు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# మాధవసేవే మానవసేవ...

హుజూర్నగర్ మండలం జులై 7 నిజం చెపుతాం (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఈరోజు ఆర్ సి ఎం స్కూల్లో మాజీ సర్పంచ్ శిరీష కొండ రెడ్డి మన తండ్రి అన్నెం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం సైకిల్ పంపిణీ చేయడం జరిగినది ఇది కార్యక్రమంలో ఆర్ సి ఎం చర్చి ఫాదర్ అల్లం బాల మాట్లాడుతూ నేను 2020 సంవత్సరంలో అమెరికాలో ఉన్నప్పుడు కరోనా టైములో మన ఏరియా వారు చేస్తున్న సేవలను చూస్తూ ఉండేవాణ్ణి నాకు ఎంతో సంతోషం అనిపించేది మన వారు కరోనా టైం లో కూడా శిరీష కొండ రెడ్డి భోజనం అందిస్తుంటే చూస్తూ ఉన్నాను నేను ఈరోజు మన దేశం వచ్చిన తర్వాత మన గ్రామంలో ఈరోజు ఆర్ సి ఎం చర్చి లో పాదరగా చేస్తూ మన స్కూల్లో 20 సైకిళ్ళను శిరీష కొండారెడ్డి ఇస్తుంటే ఎంతో సంతోషం కలిగింది ఇలాంటి వారిని చూసి ఎంతో సంతోషం కలిగింది అన్నారు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉష మాట్లాడుతూ నేను ఈరోజు స్కూల్ లోకి వచ్చినాను వచ్చిన రోజే శిరీష కొండారెడ్డి మా స్కూల్లో పేద విద్యార్థులకు బస్సుకు ఫీజు కట్టలేని వాళ్లు చూసి సైకిల్ ఇవ్వటం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు హుజూర్నగర్ మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలలో ఉన్న లేకున్నా ప్రజాసేవసేవాలనే సంకల్పం ఉంటే ఎప్పుడైనా చేయొచ్చు దానికి ఉ దాహరణ మాజీ సర్పంచ్ శిరీష కొండారెడ్డి ఎందుకంటే సర్పంచ్ హయంలో కరోనా వచ్చి నప్పుడు పేదవారికి భోజన సప్లై చేయటం ఏమన్నా కరోనా కేసులు వచ్చిన హాస్పిటల్ లో మాట్లాడి ఏర్పాటు చేయటం పదవి తర్వాత కూడా గ్రామంలో వాటర్ ప్రాబ్లమ్ ఉంటే ఒక ట్రాక్టర్ ట్యాంకర్ కొని ఏ బజారునైతే నీళ్లు లేవు ఆ బజారుకి



వెంబటే ట్యాంకర్ తో నీళ్లు పంపించి జనాలు ప్రజలను దోచుకున్నాడు అదే కాకుండా ఈ మధ్యకాలంలో ఏమైనా ఆపద వచ్చినప్పుడు అంబులెన్స్ రావటం చాలా లేట్ అవుతుందని తన సొంత ఖర్చులతోటి ఒక అంబులెన్సునుకొని డ్రైవర్ ఏర్పాటు చేసి అర్జెంటుగా హుజూర్నగర్ గాని మేళ్లచెరువు గాని సూర్యాపేట ఖమ్మం వరకు ఉచిత సేవ చేస్తున్నాడు ఈరోజు ఆర్ సి యం స్కూల్లో పేదవారికి 20సైకిల్ లక్ష రూపాయల ఖర్చు పెట్టుకుని పంచడం చాలా ఆనందంగా ఉంది అదేవిధంగా దేవుడు వారికి మంచి ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ వైస్ చైర్మన్ రెక్కల శిబిరెడ్డి కుందురు పెద్ద కోటిరెడ్డి భాస్కర్ రెడ్డి హరి లీల బ్రహ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జోజిరెడ్డి వెంకటేశ్వర్లు మోహన్ రెడ్డి నాగేశ్వరరావు ఉ దయభాస్కర్ స్కూల్ సిబ్బంది టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేశారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం-**
**- కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగ ఉన్నారు-**
**- కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలి-**
**- స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది-**
**- కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు**
**- రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి-**
**- ఇసుక, గంజాయి, లిక్కర్ మాఫియాలకు, పేకాట క్లబ్బులకు కేంద్రంగా కోదాడ నియోజకవర్గంను మార్చిన ఘనత ఉత్తం కుమార్ దంపతులది-**
**- కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్-**

కోదాడ, జూలై 07( నిజం చెపుతాం)రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని కోదాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ భరోసానిచ్చారు. సోమవారం కోదాడ పట్టణంలోని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేకాట క్లబ్బులు, ఇసుక, గంజాయి, లిక్కర్ మాఫియాలకు కేంద్రంగా కోదాడ నియోజకవర్గంను మార్చిన ఘనత ఉత్తమ్ కుమార్ దంపతులది ఆయన విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు.భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని, వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉ ందన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది అని ఆయన తెలిపారు.రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నారు. ఇప్పటి వరకు కోదాడ నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో పూర్తిగా రుణమాఫీ జరుగలేదు.. కేవలం 48 % మందికి రుణమాఫీ చేసి



రుణమాఫీ పూర్తి అయిందని కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తుంది..అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.కానీ ఇవాళ డిల్లీకి పోయి రుణమాఫీ చేసినం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు.కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి.కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిండు. వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు రైతుభరోసా ఇవ్వాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.వానాకాలం రైతుబందును ఎగ్గొట్టింది కాంగ్రెస్ పార్టీ..కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగ ఉన్నారని అన్నారు.ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్ధం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు.కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ లో మెజారిటీ సీట్లు గెలిచేవిధంగా ప్రణాళికలు సిద్దం చేయాలని ఆయన పార్టీ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు నయుం, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, నర్సిరెడ్డి, జానకి రామాచారి, భూపాల్ రెడ్డి, నాయకులు సురేష్ నాయుడు, మద్ది మధుసూదన్ రెడ్డి, ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, కౌన్సిలర్లు లలిత, రామారావు, వెంకట్, చంద్రశేఖర్ నియోజకవర్గ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి...

నేరేడుచర్ల, జులై 7(నిజం చెపుతాం న్యూస్): శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఆరోపించారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయం జరిగిన అల్ ట్రేడ్ యూనియన్ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఈనెల 9న జరిగే దేశవ్యాపిత కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు ఏఐటీయూసీ ఐఎన్టీయూసీ హెచ్ ఎం ఎస్ టియుసిఐ ఐఎఫ్టియు టిఎన్టియుసి బిఆర్టియు ఏ ఐ యు టి యు సి, యూనియన్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్టు కార్మికులు మరియు స్కీం కార్మికులతో సహా కార్మికులందరికీ జాతీయస్థాయిలో కనీస వేతనం 26000గా నిర్ణయించాలని కాంట్రాక్టు కార్మికులకు సమానమైన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని,ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం మందులు వ్యవసాయ పనిముట్లు ఎరువులు మరియు యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులపై జిఎస్టి తొలగించాలని పెట్రోలియం ఉత్పత్తులు మరియు వంటగ్యాస్పై సెంట్రల్ ఎక్సైజ్ పన్నును తగ్గించాలని ఆహార భద్రత చట్టానికి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనంజయ నాయుడు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు వాసపల్లయ్య, టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి నగేష్, నాయకులు సిపిఎం,సిపిఐ, సిపిఐ ఎంఎల్, నాయకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోయిన పర్సనబోయిన సైదులు.

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల,జులై 7( నిజం చెపుతాం న్యూస్): పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పర్సనబోయిన సైదులు %యా/శీ% రామస్వామి, వయసు 47 సంవత్సరాలు అనే అతను తేదీ- 06-07-2025 రోజున రాత్రి సమయంలో దాచారం గ్రామ శివారులో గల ఎర్రగుంట చెరువులో చేపలు పట్టుట గురించి వెళ్లి చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కాళ్లకు వల చుట్టుకొని నీట మునిగి ఊపిరి ఆడక చనిపోయినాడు. ఇట్టి విషయంలో మృతుని కుమారుడు పర్సనబోయిన రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. ఏ.రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నేరేడుచర్ల వారు సమావేశంలో తెలిపారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

హుజూర్ నగర్ జులై 7 నిజం చెపుతాం న్యూస్ జులై 09న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి ఐఎన్టీయూసీ స్థానిక ఇందిరా భవన్ లో ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జులై 09న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య పిలుపునిచ్చారు ఈసందర్భంగా గురువయ్య మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక పరిపాలనకు నిరసనగా హుజుర్ నగర్ పట్టణంలో ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరణను నిలుపదల చెయ్యాలని డిమాండ్ చేశారు.. మోదీ ప్రభుత్వంకి కనువిప్పు కలిగేలా ఉద్యమాలు చేస్తామని అని అన్నారుబ్లాక్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీను ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి ఏఐటియుసిబిల్డింగ్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేట్టి ప్రసాద్..



పార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి.. పార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు గౌడ్.. లోకల్ ఆటోఏఐయూనియన్ నాయకులు కోళ్ళూరి రాము.. కాకిలేటి సుబ్బారావు వీరన్న కామీశేట్టి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# చారిత్రక సమ్మెకి సర్వం సిద్ధం...

హుజూర్ నగర్ జులై 7 నిజం చెపుతాం న్యూస్ శీతల రోశపతి కార్మిక చట్టాల పరిరక్షణకై కేంద్ర ప్రభుత్వం పై కార్మికుల సమ్మె దాడి. ఈ పోరాటం పరిశ్రమల యాజమాన్యం మీద కాదు ఈ%శ్రీ% నెల 9న జరిగే సమ్మెకు మీరు సహకరించవలసిందిగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల శీతల రోష పతి యాజమాన్యాన్ని కోరినారు హుజూర్నగర్ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో రోషపతి మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులుగా గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు గానే ఉన్నారు వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం ప్రకటించింది వీరిని పర్మినెంట్ చెయ్యాలని కోరినారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులకు అండగా వాళ్ల లాభాల కోసం ఈ లేబర్ కోడ్ లు తీసుకురావడానికి 29 కార్మిక చట్టాల రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేయడం సరైనది కాదని రోషపతి అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించాలని లేకుంటే దీని పర్వశానం రేపు జరగబోయే ప్రతి ఎన్నికల్లో చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం పని గంటల పెంచుతూ జీవో ని సరైనది కాదని తక్షణమే రద్దు చేయాలని టిఎన్టిసి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి నిరసన వ్యక్తంచేసినారు కేంద్ర ప్రభుత్వం బాటలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని కార్మికుల శ్రమ దోపిడీ




చేయడానికి కట్టు బానిసలుగా మార్చి ప్రయత్నిస్తుందని ఆరోపించారు దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐ ఎన్ టి యు సి కూడా ఈ పోరాటంలో ఉన్నది ఈ విషయం దృష్టిలో పెట్టుకొని తక్షణమే పని గంటలు పెంచి జిఓ ని రద్దు చేయాలని లేకుంటే దీని పర్వశానం రాష్ట్రంలో తప్పనిసరిగా మీకు ఓటు ద్వారా స్థానిక ఎన్నికల్లో కార్మిక పౌరుషం చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి సి నాయకుడు గుండెబోయిన వెంకన్న యాదవ్ మున్సిపల్ వర్కర్ సీనియర్ అధ్యక్ష కార్యదర్శులు మెరుగ దుర్గారావు కష్టాల సైదులు రాం బాయ్ చంద్రకళ రాంబాబు శ్రీను రాయని గూడెం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకున్ని ..పరామర్శ...

తుంగతుర్తి జులై 7 నిజం చెపుతాం తుంగతుర్తి పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు పులుసు వెంకటనారాయణ గౌడ్ గత కొద్ది రోజుల క్రితం కాలుకు గాయం కావడంతో ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నాడు. దీనితో మాజీ మార్కెట్ చైర్మన్ ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారి పులుసు యాదగిరి గౌడ్ సోమవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం తెలియజేశారు.



# మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు

హుజూర్ నగర్ జులై 7 నిజం చెపుతాం న్యూస్ కేఎస్ఆర్ ఫౌండేషన్ మరియు దిల్ యువసేన ఆధ్వర్యంలో హుజూర్ న గర్ పట్టణ కేంద్రంలో ఉన్న జిప్సీ అనాథ ఆశ్రమం నందు కేఎస్ఆర్ ఫౌండేషన్ మరియు దిల్ యువసేన ఆధ్వర్యంలో, ప్రముఖ దళిత నాయకుడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ,60వ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అనాథ పిల్లలకు బిర్యానీ ప్యాకెట్లు, ప్లేట్లు పంచడం జరిగింది అనంతరం కేసర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కస్తాల దిల్ ఈ సందర్భంగా మాట్లాడుతూపద్మశ్రీ మందకృష్ణ మాదిగ దళితుల హక్కుల కోసం చేసిన పోరాటం శతాబ్దాల పాటు నిలిచే మార్గదర్శకం. ఆయన సేవా స్ఫూర్తిని అనుసరించి ఈ రోజు చిన్నారులకు సహాయపడటం ద్వారా మాకు ఆనందంగా ఉంది. సమాజంలో సేవా మనసుతో జీవించడం ఒక్క మనిషికి గౌరవమే కాదు, సమాజానికి ఆశయం.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరిగా అశోక్, మీసాల వీరబాబు, పల్లె క్రాంతి గోపాల్ దాస్ కిరణ్, చింతిరాల సాయి, నవీన్ పాముల పండు, జాషువా, చంటి, పవన్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భవ దినోత్సవం

చిలుకూరు జూన్ 07:( నిజం చెపుతాం న్యూస్ ) మండల కేంద్రంలోని సోమవారం ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా సోమవారం నిర్వహించారు, ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి, అనంతరం ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి కేక్ కట్ చేసినా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, అధిష్ట నాయకులు, ఎం.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ, పాల్గొని మాట్లాడుతూ, 1994 జులై 7వ తేదీన ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ స్థాపించిన వ్యవస్థాపకులు, గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ, సుదీర్ఘమైన మూడు దశాబ్దాల పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకున్నారు, ఎమ్మార్పీఎస్ స్థాపించినది ఏ బి సి డి వర్గీకరణకైనా సమాజానికి మేలు చేసింది ఎమ్మార్పీఎస్. మందకృష్ణ పోరాటాల వల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కరికి నాలుగు కేజీలు రేషన్ను ఒక్కొక్కరికి ఆరు కేజీలు పెంచింది మందకృష్ణ మాదిగ పోరాటం, అదేవిధంగా చిన్నపిల్లల గుండె ఆపరేషన్ కోసం చేసిన పోరాటం మందకృష్ణ మాదిగ ఫలితమే ఈరోజు ఆరోగ్యశ్రీ, అలాగే వృద్ధులకు వితంతులకు వికలాంగులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేసిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారము జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికీ దక్కాలని పోరాటం విజయం సాధించిన మా జాతిపిత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ, భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ




మాదిగ జాతికి ఇచ్చిన హామీని ప్రజాస్వామ్యం చట్టబద్ధత ప్రకారం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జిలతో నిర్మించిన కమిటీ ఆరుగురు ఏ బి సి డి విభజన కానందున మాదిగలకు ఉప కులాలకు అన్యాయం జరుగుతుంది తీర్పుని ఇవ్వడం జరిగింది, మందకృష్ణ మాదిగకు సమాజ సేవ గుర్తించి, పద్మశ్రీ అవార్డు ఇవ్వడం జరిగింది, అదేవిదంగా ఉద్యమంలో పనిచేసిన ఎమ్మార్పీఎస్ నాయకులకు గౌరవించి శాలులతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ మౌలానా, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు కందుకూరి కృష్ణ మూర్తి, ఎం ఎస్ పి మండల అధికార ప్రతినిధి మల్లేపంగు ఉ పేందర్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు. కాంపాటి రంజిత్, మల్లేపంగు వీరబాబు, కందుకూరి వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి రామకృష్ణ,సిద్దెల పిచ్చయ్య, సిద్దెల రాములు, కందుకూరి శివ, సిద్దెల రాజు, మల్లేపంగు అశోక్, రుద్రయ్య, అంజయ్య,సిద్ధూ మరియు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా చివరి రోజు మోహరం వేడుకలు

చిలుకూరు జూలై 07: ( నిజం చెపుతాం న్యూస్ ) మండల పట్టణ వ్యాప్తంగా మోహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో సోమవారం మోహరం పండుగను పురస్కరించుకొని పీర్లకోటంలో ముస్లింలతో కులమతాలకు అతీతంగా కలిసి ప్రార్థనలు చేశారు . ఈ సందర్భంగా ఘనంగా . హసేన్ హుస్సేన్, పీర్లకు పువ్వులమాలలు వేశారు. అలాగే కొబ్బరి కుడుకలు సాంబ్రాణి అందించారు. కార్యక్రమంలో షేక్ నజీర్ సర్దార్ బడే సాహెబ్ ముజావర్ మౌలానా బషార్ షరీఫ్ ముస్లిం సోదరులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసిన కొండ హరీష్

హుజూర్ నగర్ జులై 7 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తో కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ పట్టభద్రుల మరియు నిరుద్యోగుల సమస్యలపై అలాగే కాంగ్రెస్ పార్టీ జాబ్ కాలెండర్ ప్రకటించి దాని ద్వారా ప్రతి సంవత్సరం ఉ ద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఈరోజు ఆ విషయమే మర్చిపోయి నిరుద్యోగులను మరియు పట్టభద్రులను మోసం చేసిందని ఈ అంశాలపై కూడా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో శాసనమండలిలో ప్రస్తావించాలని కోరడం జరిగింది.



# విద్యార్థిని ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి మిరియాల ప్రీతం ఆర్థిక సాయం...

శేరిలింగంపల్లి, జులై 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పిఎస్ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిల్వర్ ఓక్స్ స్కూల్ బాచుపల్లి లో నిర్వహించిన 23వ వార్షికోత్సవ సంబరాలకు హాజరైన మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతం లు పిఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులను వాళ్ళ పనితీరును మెచ్చుకుని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఒక మహిళా విద్యార్థి ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి 1,25,000 కాలేజ్ ఫీజు ను చెక్కు ద్వారా సంస్థ చైర్మన్ పి.శ్రీనివాస్ కి అందజేశారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చెన్నకోవాలని, సమాజ సేవ చేయాలనీ సూచించారు. తమ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ కె నాగేశ్వర్,



టర్బో మధు, పరదేశి నాయుడు, సాయి పిఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

మాడ్గుల జులై 07 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంతో పాటు ఇర్విన్ వీటితో పాటు మండలంలోని ఇంకొన్ని గ్రామాలలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథి రంగారెడ్డి జిల్లా విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళి పాల్గొని ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండాను,రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు,మాడ్గుల



మండల ఇన్ చార్జి కట్ట జగన్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఆ మహానుభావునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఇర్విన్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ జెండాను గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కట్ట జగన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక మిద్దె రాములు,కట్ట అంజయ్య,జడల అంజయ్య, రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, నాగిళ్ల మాజీ ఎంపీటీసీ యాదయ్య గౌడ్,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# చందానగర్ ఆలయంలో హుండీ చోరీ

శేరిలింగంపల్లి, జులై 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని గంగారం హనుమాన్ ఆలయంలో సోమవారం తెల్లవారుజామున భారీ చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు ఆలయంలోని రెండు హుండీలను పగలగొట్టి, అందులోనే నగదును దోచుకెళ్ళారు. ఈ ఘటన ఆలయంలో కలకలం రేపింది. ఆలయ అర్చకులు ఈ విషయాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న చందానగర్ పోలీసులు తక్షణమే ఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం తో కలిసి ఆధారాలను సేకరించారు.



# కేశంపేట్ మండల కేంద్రం లో ఘనంగా 31వ - ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## - పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

కేశంపేట జూలై 07(నిజం చెపుతాం ) రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని,లిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిర్ర శీను మాదిగమాట్లాడుతూ.... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అణగారిన కులాల ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీకగా నిజమైన పండుగ రోజు అని అన్నారు.ఈ యొక్క ఉద్యమంలో ఎంతోమంది అమరులైన మాదిగ అమరవీరులను స్మరించుకున్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి సారథ్యంలో 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ సాధించుకొనుటకై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప ఘనత ఎమ్మార్పీఎస్ ఉ ద్యమం అన్నారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ సాధించుకొనుటకు ఉద్యమం చేస్తూనే మానవత కోణంలో గుండె జబ్బు పిల్లల కోసం ఆరోగ్యశ్రీ పథకం సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకే చెందుతుందని అన్నారు. అదేవిధంగా వృద్ధులకు,వికలాంగులకు వితంతులకు పెన్షన్ల పెంపుకై పోరాటం చేసి పెన్షన్లు పెంపుకై ఎనలేని పోరాటం చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు.అంతేకాకుండా ఆకలి కేకలు పోరుతో రేషన్ బియ్యం పెంచుటకై ఎనలేని కృషి చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు.సమాజంలో మహిళలపై అత్యాచారాలు జరిగిన సమయంలో కుల మత భేదం లేకుండా అత్యాచార బాధితులకు అండగా నిలబడి



నేరస్తులను జైల్లో పెట్టించిన ఘనత మందకృష్ణ మాదిగ గారికే చెందుతుందని అన్నారు.భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టే ఉద్యమాలలో పాల్గొని విద్యాపరంగా,ఉద్యోగ పరంగా,రాజకీయపరంగా హక్కులు సాధించుకునే వరకు పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమాజంలో సంఘటనలపై ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కొనయపల్లి కొత్తపేట గ్రామం అల్వాల సంగెం నిర్దవెల్లి వేములనర్వ గ్రామాలలో ఘనంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగరి జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో.. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంజాయి దశరథ్ మాదిగ ఫుటోని గూడెం కిష్టయ్య మాదిగ జరుపుల దాసు నాయక్ గ్యార సురేష్ మాదిగ మురళీమోహన్ మాదిగ డోల రాజు రామచంద్రయ్య మాదిగ కళ్ళు సాయిలు ఎం యాదయ్య సి రమేష్ తర మల్లేష్ పంతులు రాములు చింటూ నరసింహ

తదితరులు, ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా పీర్ల పండుగ

మాడ్గుల జూలై 07 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని మండల కేంద్రంతో పాటు ఇర్విన్ గ్రామాలలో కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ సాంప్రదాయ పద్ధతులో ముక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్నేపాక మహేష్, ముస్లిం పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని సాంప్రదాయం ప్రకారం పీర్లను సాగనంపారు.



# ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళం

మాడ్గుల జూలై 07 (నిజం చెపుతాం):రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అన్ని వసతులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించి ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని కోట్ల రూపాయలతో మెడిసిన్ కొనుగోలు చేసి అన్ని రకాల రోగాలకు మందులు అందుబాటులో ఉంచి లక్షల రూపాయల జీతాలు ఇచ్చి డాక్టర్లను నియమించి రోగులకు వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం సూచిస్తుంటే అందుకు విరుద్ధంగా ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది అందుకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్నట్లు సోమవారం తేటతెల్లమయింది.ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు



నిర్వహించే వైద్య సిబ్బంది ఎప్పుడు వస్తుంటారో ఎప్పుడు పోతుంటారో గ్రామస్తులకు కానీ, సమీప గ్రామాల ప్రజలకు కానీ రోగులకు గాని అంతు చిక్కక తలలు పట్టుకుంటున్నట్టు తెలుస్తుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు సోమవారం మధ్యాహ్నం 3: 42 నిమిషాలకు నిజం న్యూస్ విలేకరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చూడగా ఎప్పుడో వైద్య సిబ్బంది తాళం వేసి వెళ్లిపోయారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రఘు రాముతో పాటు వైద్య సిబ్బందిపై రంగారెడ్డి జిల్లా వైద్యశాఖ ఉన్నత అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

# మియాపూర్ నూతన సి.ఐ పి.శివప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపిశ్రేణులు.

శేరిలింగంపల్లి, జులై 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు మియాపూర్ పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన సీఐ పి శివ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాల తో సత్కరించి, శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాణిక్యరావు, గుండె గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, విజయేందర్ సింగ్



,జాజీరావు శీను,రాము, రవికాంత్, దేవిడ్,నరేష్, మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# మహిళలను మహారాణులుగా గౌరవిస్తున్న ప్రజా ప్రభుత్వం

## - శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

షేర్ లింగంపల్లి మాదాపూర్ డివిజన్ జులై 07 ఆదివారం( నిజం చెపుతాం న్యూస్ ) మాదాపూర్ డివిజన్ ఓల్డ్ హాఫీజ్ పెట్ లో శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ మహిళా సంఘాలతో అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి మహిళల కోసం ఎన్నో కాలను అమలులోకి తీసుకువచ్చారని కొనియాడారు మహిళల సంఘాలకు రుణాలు ఇచ్చి వారి స్వయం ఉపాధితో ఎదిగేలా సహకరిస్తున్నాంర్ టీ సి తో భాగస్వామ్యంలో సమయంలో మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వడం ద్వారా వారికి ఆదాయ మార్గం, సోలార్ పవర్ ఉత్పత్తి విద్యుత్ శాఖతో ఒప్పందాలు లక్ష్యంగా 1000 మెగావాట్ల సామర్థ్యం, క్యాంటీన్లు స్కూలు యూనిఫాంలో వంటి ప్రభుత్వ పనులను మహిళలకే అప్పగించి ఆదాయం కల్పిస్తున్నాం



అలాగే మహిళకు ఓలా యాప్ లో నడిపించేందుకు శిక్షణలు ఇస్తూ వారికి వాహనాలు కొనుగోలు చేసి సహాయం అందిస్తున్నాము మహిళలు ఆర్థికంగా బలపడితే సమాజం తలెత్తుకుంటుంది ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు

# జూలై 9 జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక కర్షకులు అంతా పాల్గొనాలి

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బండపల్లి శివ రాములు

వంగూర్ జులై 7 ( నిజం చెపుతాం)నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోకేంద్ర ప్రభుత్వం నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జూలై 9 న జరిగే దేశవ్యాప్తసార్వత్రిక సమ్మెలో కార్మిక కర్షకులు కూలీలు ఉద్యోగులు అంత సమ్మెలో పాల్గొనాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు విజ్ఞప్తి చేశారు. ఆయన సోమవారం వంగూరు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల నాయకులతో కలిసి సమ్మె పోస్టర్ను విడుదల చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పరిపాలనచేస్తున్నప్పటికీ కార్మికులు ఉ ద్యోగులు రైతులు కూలీల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని 29 కార్మికచట్టాలను అందజేసి నాలుగు కోట్లుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తుందని విమర్శించారు.పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు రైతులకు కనీస మద్దతు ధరలను కల్పించడంలో తాత్సారం చేస్తుందని అన్నారు. కూలీలకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయిందని అన్నారు. పెరుగుతున్న ధరలకుఅనుగుణంగా స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వకుండా పెట్టి చాకిరి చేయించుకుంటుందని అన్నారు 4 లేబర్ కోడ్లను చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా తదితర సౌకర్యాలు కల్పించాలని



రైతులకు గిట్టుబాటు ధర కూలీలకు 200 రోజుల పని దినాలు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని ఎరువులు పురుగుమందుల విత్తనాలు సబ్సిడీపై అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు జూలై 9 న కల్వకుర్తిలోజరిగే సార్వత్రిక సమ్మెలో వంగూరు మండలంలోనికార్మికులు రైతులు కూలీలు ఉద్యోగులు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలస్వామి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్, మండల కమిటీ సభ్యులు కృష్ణయ్య ,వెంకటయ్య బాలనారాయణ ,హమాలి సంఘం అధ్యక్షులు గెలవయ్య, రైతు సంఘం నాయకులు కొండల్, ఐకెపి వివో ఏల సంఘం నాయకురాలు శకుంతల, సల్మా ,పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# హైద్రాబాద్ కలెక్టర్‌ను కలిసిన టీజీవో నాయకులు...

గండిపేట్ జూలై 7 (నిజం చెపుతాం): హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో టీజీఓఎస్ అసోసియేషన్ శాఖ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన వసతి కేటాయించమని కోరుతూ.. హైద్రాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన ను టీజీఓ ప్రతినిధులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షురాలు ఎంజులా రెడ్డి, కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ట్రెజరర్ ఎం.వి రమణలతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

మాడ్గుల జులై 07 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంతో పాటు ఇర్విన్ వీటితో పాటు మండలంలోని ఇంకొన్ని గ్రామాలలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథి రంగారెడ్డి జిల్లా విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ మోహన్ మురళి పాల్గొని ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండాను,రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు,మాడ్గుల మండల ఇన్ చార్జి కట్ట జగన్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఆ మహానుభావునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఇర్విన్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ జెండాను గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కట్ట జగన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నేపాక మిద్దె



రాములు,కట్ట అంజయ్య,జడల అంజయ్య, రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, నాగిళ్ల మాజీ ఎంపీటీసీ యాదయ్య గౌడ్,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ లకే వాటా కేటాయించాలి

సోమాజిగూ, జూలై 7(నిజం చెప్తాం): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రకారం ముదిరాజ్ లకే వాటా కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజుల పోరాటా సమితి విజ్ఞప్తి చేసింది. ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించిన సీఎం రేవంత్రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో సమితి నేతలు సుంకరబోయిన మహేశ్ , అశోక్ ముదిరాజ్. పులి దేవేందర్, రంజిత్ ముదిరాజ్ మీడియాతో మాట్లాడారు. ముదిరాజ్ ల ను బిసి-డి నుంచి బిసి-ఎ గ్రూపులోకి మార్చిన తర్వాతనే ప్రభుత్వ ఉ ద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పదవల్లో మండల, జిల్లా అ ధ్యక్షుల ఎంపికలో ముదిరాజ్ కు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వచ్చే ఏడాది ఖాళీ కాబోతున్న ఎం ఎంఎల్ సి స్థానం భర్తీకి ముదిరాజ్ ఆత్మగౌరవ ప్రతీక అయిన నీలం మధు ముదిరాజ్ కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బందూక్, ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, మహబూబ్ నగర్ జిల్లాకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉ ద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సమితి నేతలు రవి, శేఖర్, చందు తది తరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిచలి

### - రాష్ట్ర ఎంపీటీసీ ల సంఘుల రాష్ట్ర సర్పంచుల సంఘం




సోమాజిగూడ, జూలై7(నిజం చెప్తాం): రాష్ట్ర ఎంపీటీసీ ల సంఘుల రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులతో కలసి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో రాష్ట్ర ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్ . వర్కింగ్ ప్రసిడెంట్ దేవి రవీందర్ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కర్యదర్శి ప్రనీల్ చందర్ మాట్లాడుతూ–10. వ తేదీన జరిగే క్యాబినేట్ సమావేశంలో ఎన్నికలముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్ స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీ సీ లఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఎస్తమని చెప్పడం బీ సీ ల ను మోసం చేయడమే కాబట్టి 42% రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. 42%శాతం బీ.సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి. బీసీ సామాజిక వర్గా మొత్తం జనబ సర్వే నిర్వహించాలి. 33% శాతం మహిళా రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలి. మాట తప్పి ఎన్నికలు జీ. ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బి సి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చ రిస్తున్నం. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో 42% బీసీలకుఅవకాశం ఇవ్వాలిలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. పైన తెలిపిన డిమాండ్స్ ప్రభుత్వం అమలు చేయని పక్షాన పార్టీలకు అతీతంగా రాష్టం లోని బి.సి సామాజిక ప్రజాప్రతినిధుల తో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 వ తేది న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీ సీ బిడ్డలు వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే ఎంపీ ల వరకు రాష్టం లోని అన్ని రాజకయపార్టీలు అన్ని సంఘాలు పెద్దయెత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామనిలి ప్రభుత్వాన్ని ఏచరిక చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాయకవడి యాదగిరి .సత్యం సాగర్.శ్రీనివాస్ గౌడ్.సంగన్న గున్నల అరుణ్ కుమర్ బత్సలిమైపాల్ తిరుపతయ్య సదానందం

# అదనపు కట్నం కోసం తల్లితండ్రులను వేదిస్తున్న కూతురు

గరిడేపల్లి జూలై 7 (నిజం చెబుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలో అదనపు కట్నం కోసం తల్లితండ్రులను వేదిస్తున్న కూతురు. పూర్తి వివరాలలోకి వెళితే గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామం కోల నాగమ్మ, వెంకన్న దంపతులకు ముగ్గురు సంతానంలో పెద్ద కూతురు అయిన నక్క సొమ్మేశ్వరిని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన నక్క రమేష్ తండ్రి వెంకటయ్య కు ఇచ్చి 10 సంవత్సరాలు క్రితం వివాహం జరిపించారు. తనకు కట్నం క్రింది 30 కుంటల భూమిని బంగారం నగదు కట్నం కింద ఇచ్చారు. సోమేశ్వరికి పెండ్లి జరిగిన 5 సంవత్సరాల తర్వాత, సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం వచ్చింది. అప్పటి నుండి తల్లితండ్రులు మీద తనకు అదనంగా 1 ఎకరం భూమి, డబ్బులు కావాలని, ఒత్తడి చేస్తుంటే తల్లితండ్రులు అంగీకరించలేదు. తమకు ఇంకా ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి ఆరోగ్యం బాగాలేదని వారు అన్నారు. మాకు కుటుంబ పోషణ భారంగా ఉందని మేము ఇవ్వలేమని కూతురిని వేడుకున్నారు. అయినా కూతురు సోమేశ్వరి వినకుండా, తన అత్తవారి ఇంటివాళ్ళను తీసుకవచ్చి, తల్లిదండ్రుల దగ్గర ఉన్న పొలాన్ని అక్రమంగా చేసుకోవడం, బెదిరించడం, కొట్టడం, తాను



పోలీస్ కావడంతో, స్టేషన్లో కేసుకు నమోదు కాకుండా చేయడం, తండ్రికి పెన్షన్ కూడా రాకుండా ఆపింది. కష్టపడి చదివిస్తే ఉద్యోగం వచ్చిన తర్వాత తల్లితండ్రులుకు ఆసరాగా ఉండవలసిన కూతురే ఇలా అదనపు కట్నం కోసం తల్లితండ్రులను వేధిస్తుంది. ఈ విషయం పై సోమవారం రోజు ఆర్డీఓకి సోమేశ్వరీ కుటుంబం నుంచి తమను రక్షించాలని, తమకి న్యాయం చేయాలని సోమేశ్వరి తల్లితండ్రులు వినతిపత్రం సమర్పించారు.

# 52 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### - కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 7 (నిజం చెపుతాం)52 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ రాఘవేంద్ర నగర్ లోని నాలుగు వీధుల్లో రాజీవ్ నగర్ లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభం చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర నగర్ లో నెలకొన్న మంచినీటి సమస్యను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని తదనంతరం సిమెంటు రోడ్లు కూడా వేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. చాలాకాలంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కార్పొరేటర్ కు స్థానిక బస్తివాసులు కృతజ్ఞతలు తెలియజేయడమైనది.ఈ



కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్ బారాస నాయకులు కార్యకర్తలు శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు రాజీవ్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# అందెల శ్రీరాములు యాదవ్‌కు పోలీసు భద్రత కల్పించాలి

### - జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి



సోమాజిగూడ, జూలై 7( నిజం చెప్తాం): మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఎంఎల్ఏ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కు రోహింగ్యాల నుంచి ప్రాణ ముప్పు పొంచి ఉన్నదని, అతనికి పోలీసు భద్రత కల్పించాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల అందెల శ్రీరాములుపై రోహింగ్యాలు రెక్కీ నిర్వహించి, హత్య చేసేందుకు యత్నించి పోలీసులకు పట్టుబడ్డ విషయం తెలిసిందేనన్నారు. దీని పై సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో పలు యాదవ సంఘాల నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బిసి సామాజికవర్గానికి చెందిన యాదవ ముద్దు బిడ్డ అందెల శ్రీరాములును చంపేందుకు కుట్ర చేస్తున్నా , రాష్ట్ర ఇంటెలిజెన్స్, ఎస్ బి వ్యవస్థలు ఏమి చేస్తున్నాయని ప్రశ్నించారు. మయన్మార్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల నుంచి రోహింగ్యాలు అక్రమంగా వలస వచ్చి, మహేశ్వరం నియోజకవర్గంలో నివాసముంటున్నారని తెలిపారు. వీరికి ఆధార్ కార్డు ఓటర్ కార్డులు ఎవరు ఇప్పిస్తున్నారని నిలదీశారు. అన్నిరాజకీయ పార్టీల్లో ఉన్న తమ యాదవ నేతలను కాపాడుకొంటామని స్పష్టంచేశారు. సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగె శ్రీనివాస్ యాదవ్ మాట్లాడు తూ బండెల శ్రీరాములుకు ఏదైనా జరిగితే రాష్ట్రంలోని యాదవులను బిసిలను కలుపుకొని నిరసనలు, ఉద్యమాలతో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సమితి నేతలు రవి యాదవ్, దయాకర్ యాదవ్ ఎడ్ల కిరణ్ యాదవ్. సింహ యాదవ్, వెంకటేశ్ యాదవ్, మల్లికార్జూర్ యాదవ్, వీరేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శివ యాదవ్, శ్రీశైలం యాదవ్ తది తరులు పాల్గొన్నారు

# శ్రీ నందిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ అనాధ వృద్ధాశ్రమం లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు

### - ముఖ్యఅతిథిగా శ్రీ నందిని ట్రస్ట్ చైర్మన్ పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 7 (నిజం చెపుతాం) శ్రీ నందిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో ట్రస్ట్ చైర్మన్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు బూత్కూరి సుధాకర్ గౌడ్ జ్ఞాపకార్థం వారి సతీమణి బూత్కూరి నవనీత వారి కుమారులుశ్రీ నందిని చారిటబుల్ ట్రస్ట్కు ఇచ్చిన సహకారముతో 50 మంది అనాధ వృద్ధులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ వారితో కాసేపు సమయాన్ని వెచ్చించి వారి కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు, వారికి అవసరమైన వసతులు తాము ఎప్పుడైనా వారికి ఏర్పాటు చేయడానికి శ్రీ నందిని చారిటబుల్ ట్రస్ట్ ముందు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో శ్రీ నందిని శ్రీ నందిని చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ, తీగల రామన్న సర్దార్ సర్వాయి పాపన్న సేన వర్కింగ్ ప్రెసిడెంట్, జర్నలిస్ట్ నరసింహ రెడ్డి, నితీష్ బాబు సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమ%శీ% ప్రియా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు






# డివిజన్ లో నెలకొన్న సమస్యలపై శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడేతో కలిసి పాదయాత్ర

### -కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జులై 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే, డిప్యూటీ కమీషనర్ ప్రశాంతితో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గోపినగర్, నెహ్రూనగర్, లింగంపల్లి, పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు. బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్ గారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు, పలు కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్, పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు, అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జోనల్ కమిషనర్కి వినతి పత్రం అందజేశారు. చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష, ఏ ఏం ఎచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,యూ బి డి మేనేజర్ విక్రమ్ చంద్ర,యూ బి డి డిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ,యూ బి డి ఏంటమలజీ ఏఈ తనూజ, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్, సురేష్, కృష్ణ,యూ బి డి సూపెర్వైసర్ గోపాల్, ప్రభాకర్, రేణు, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మలింగాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 07(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం శంకరంపేట్ (ఆ) మండలం గొట్టిముక్కలలో సోమవారం రోజు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గొట్టుముక్కల లోని ఆత్మ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని, మాజీ ఎంపిటిసి బోన్ల దత్తు కూతురు అమ్ము పుట్టినరోజు సందర్భంగా చిన్నారికి శుభాశీస్సులు అందించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, గొట్టి ముక్కుల మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్, బూత్కూరి సుభాష్, చంద్రకాంత్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# తెలంగాణా ప్రాంతీయ సిప్ అబాకస్ ప్రాడిజీ-2025 పోటీలో ప్రతిభ చాటిన హచ్చిగూడ విద్యార్థులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జులై 7 (నిజం చెపుతాం) శంషాబాద్లో నిర్వహించిన తెలంగాణ ప్రాంతీయ స్థాయి సిప్ అబాకస్ పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని హబ్సిగూడ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కవిత గంప తెలిపారు. తమ విద్యార్థులుఈ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ 66 ఇన్స్టిట్యూట్లు పాల్గొనగా హబ్సిగూడ విద్యార్థులు సెకండ్ రన్నరప్ గా నిలిచారు.3100 మంది విద్యార్థులు పాల్గోనగా హబ్సిగూడ నుండి 100 మంది పాల్గొని వివిధ విభాగలల్లో 76 మంది రన్నర్-ఆప్, బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులను సాధించారు. విద్యార్థులకు మార్కులు ఒక్కటే లక్ష్యం కాదు. బుద్ధి వికసత, ఏకాగ్రత, పరిస్థితులకు అనుగణంగా సమస్యను తక్షణమే పరిష్కరించే సమర్థత నేటి తరం పిల్లలకు ఎంతో అవసరం అన్నారు. అలాంటి వారే రాబోయే రోజుల్లో ప్రత్యేకమైన గుర్తింపు కలిగి సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు. అంతరిక్షానికి



అనుసంధానం అవుతున్న కంప్యూటర్ యుగంలో మీ బాలల బంగారు భవిష్యత్తుకు అబాకస్ శిక్షణ ఒక గీటురాయి లాంటిదని నిర్వాహులు తెలిపారు. బోధనా సిబ్బందికి నిర్వాహకులు కవిత,సురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

# మంత్రికి స్వాగతం పలికిన నిజాంసాగర్ మండల కాంగ్రెస్ శ్రేణులు...

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ జూలై7 తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమా టో గ్రాఫి శాఖ మంత్రి వర్యులకు ఘనంగా స్వాగతం మరియు జుక్కల్ శ్రీ తోట లక్ష్మీ కాంతారావు సోమవారం రోజున స్వాగతం పలికిన నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నిజాంసాగర్ మండలం అధ్యక్షులు మల్లికార్జున్ మరియు నర్సింగ్ రావు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి జిల్లా ఎస్సి సెల్ కన్వీనర్ జగన్ మంగళూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాకలి సాయిలు మాజీ ఉపసర్పంచ్ దత్తు వీరు అజయ్ రెడ్డి సాకలి సాయిలు గౌశ్రీ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సహాయంతో రెండు గ్రామాల మధ్య ఉన్న రోడ్డును మట్టి రోడ్డును వర్షాకాలం రెండు గ్రామాలకు



రాకపోకలు చాలా ఇబ్బందులు పడుతున్నామని లెటర్ ద్వారా శ్రీ మంత్రి వర్యులకు విన్నవించుచున్నాము మరియు ఉన్న మట్టి రోడ్డును సిసి రోడ్డు కావాలని రెండు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నాము

# మాజీ సర్పంచ్ దంపతులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 07(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం అంత్వర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సామెల్ గారి 25 వివాహ వార్షికోత్సవ కార్యక్రమానికి కొన్ని కారణాలవల్ల రాలేక పోవడంతో సోమవారం రోజు వారి ఇంటికి వెళ్లి వారి దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు రవీందర్ నాయక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అభిషేక్ శెట్కర్, విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అంబదాస్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ మాజీ సర్పంచులు రవీందర్, ప్రసాద్, యువత అధ్యక్షులు మచ్చేందర్, సలీం,తదితరులు ఉన్నారు.



# రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 07(నిజం చెపుతాం) నారాయణఖేడ్మున్సిపాలిటీ పరిధిలో సాగర్ శేట్కార్, రజనీకాంత్, సంజు పటేల్, రాజా గౌడ్ గారులు నూతనంగా ఏర్పాటు చేసిన తాజా రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు రవీందర్ నాయక్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశు రాం మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అభిషేక్ శేట్కర్, విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచులు సంగప్ప, రవీందర్, ప్రసాద్,యువత అధ్యక్షులు మచ్చేందర్, తదితరులు ఉన్నారు.



# ఈనెల 31న ఉప్పల్‌లో మహంకాళి బోనాలు





**- దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు**
**- ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి, ఈఓ వీరేశం,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 7 (నిజం చెపుతాం) ఉప్పల్ లో మహంకాళి అమ్మవారి బోనాలు ఈ నెల 31న నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానించింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఉప్పల్ లోని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ప్రకటించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ లో తొలిసారిగా మహంకాళి అమ్మవారి బోనాలను ఈ నెల 31న నిర్వహించాలని నిర్ణయించినట్టుగా తెలిపారు. బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చేస్తుందన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు.సమావేశంలో ఈవో వీరేశం, కమిటీ ప్రతినిధులు మాశెట్టి రాఘవేందర్,గుమిడెల్లి కృష్ణ,అలుగుళ్ల అనిల్ కుమార్,మేనంపల్లి ఆండాళ్లు, దేవాలయ అర్చకులు నవీన్ కుమార్ శర్మ, బికుమళ్ల అంజయ్య గుప్తా,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,మేనంపల్లి శ్రీశైలం,నరేష్ ముదిరాజ్ ,తలారీ నర్సింగ్,తలారీ వెంకటేష్,గుమిడేలి రాజు వివిధ కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రజావాణిలో డివిజన్ సమస్యలపై డిసికి వినతి పత్రం

**- ఉప్పల్ హిల్స్ సమస్యపై డి సి చర్చించిన బిజెపి నాయకులు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 7 (నిజం చెపుతాం) ఉప్పల్ జిహెచ్ఎంసి ప్రజావాణి కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ను కలిసి డివిజన్ లోని పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మార్నెని ఫనీంద్ర మాట్లాడుతూ డివిజన్ లోని ఉప్పల్ హిల్స్ ప్రధాన రహదారి లో గత మూడు నెలల కింద పడిన పెద్ద గుంతను పూడ్చకుండా ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పటించుకోవట్లేదని ఇప్పటికే మూడు నాలుగు సార్లు లారీ కార్లు ద్విచక్రవాహనాలు పడిపోతున్నాయి స్కూల్ పిల్లల వాహనాలు అలాగే పాదచారులు కుడా ఇబంది పడ్తున్నారని అని కాలనీ వాసులు చెప్పడంతో అలానే శానిటేషన్ సిబంది కూడా 20 రోజులకోసారి మాత్రమే వస్తున్నారని అన్నారు ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులు సమస్యలు విన్నవెంటనే డీసీ ని సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర



మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు శామీర్పేట్ ధర్మారెడ్డి డివిజన్ ప్రధానకార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్, ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్ కోశాధికారి దువ్వల రమేశ్ కార్యదర్శి స్వామిగౌడ్,సీనియర్ నాయకులు నగేశ్ గౌడ్,శ్రీధర్ గుప్తా, పకీర్ నర్సిరెడ్డి ఈగ లక్ష్మణ్, రామయ్య, శివ వెంకట్ , జయరాం , నవీన్ , వినయ్ ,అనిల్, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది .

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మండల వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి.**

పాలేరు, జూలై 07 ( నిజం చెపుతాం న్యూస్ )సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ అరుణాదేవి అన్నారు. సోమవారం ముదిగొండ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ సీజన్ లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మండల వైద్యాధికారి గారు తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం



ఉంది, కాబట్టి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. దోమల ఉత్పత్తిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అలాగే, ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారాన్ని తీసుకోవాలని, నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు.

# నర్సింగ్ రావు పల్లి గ్రామంలో పీర్ల పండగ

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెప్పుతాం జులై 7 నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు సంతోషంగా పీర్ల పండగ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జగన్ గఫూర్ వారి ఆధ్వర్యంలో మరియు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గోగుల పండరి వీళ్ళ ఆధ్వర్యంలో ఘనంగా ఎంతో సంతోషంగా పీర్ల పండగ మ జన ఆటపాటలతో మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆర్ల అభిషేక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరుపుకున్నారు



# ఏళ్ళ కల కాంగ్రెస్ పాలనలో నెరవేరింది...

**- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకి ఎంతో రుణపడి ఉంటాం.**

పాలేరు, జూలై 07 ( నిజం చెపుతాం న్యూస్) సహకరించిన మాజీ జడ్పీటీసీ మందడపు నాగేశ్వరరావు (బుల్లెట్ బాబు), ఐ ఎన్ టి యు సి ఉసికల రమేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేంద్రరావు, ఇందిరమ్మ కమిటికి ధన్యవాదాలుసోంత ఇళ్ళు అనేది ప్రతి ఒకరి కల ఎన్నో ఎళ్ళుగా సొంత ఇళ్ళు లేక ఏన్నో ఇబ్బందులు పడి, అనేక సమస్యలు ఎదుర్కొని ఇన్నాళ్ళు జీవించారు. కానీ నేడు వాళ్ళ కల్లలో ఆనంద చూస్తే వర్ణించలేనిది. దానికి కారణం కాంగ్రెస్ పాలనలోనైనా తమ సోంత ఇంటి కల నెరవేరింది. తమ భాదలను దగ్గర ఉండి చూసిన రాష్ట్ర డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కకి దయ వల్లనే నేడు తమకి ఇందిరమ్మ ఇండ్లు కల నెరవేరిందని బట్టి విక్రమార్కకి ఎంతో రుణ పడి ఉన్నాం. మాకు అండగా నిలబడిన మండల మాజీ జడ్పీటీసీ మందడపు నాగేశ్వరరావు (బుల్లెట్ బాబు), ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు ఉసికల రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన ముదిగొండ గ్రామ పంచాయతీలో 43మందికి ఇందిరమ్మ ఇండ్లు లబ్దదారులకు మంజూరు పత్రలను మండల ఎంపీడీవో బండి భాస్కర్ రావు, మాజీ జడ్పీటీసీ మందడపు నాగేశ్వరరావు (బుల్లెట్ బాబు), ఐ ఎన్ టి యు సి ఉసికల రమేష్ చేతుల



మీదగా అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజల అవసరాలను తీర్చేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని బట్టి సారధ్యంలో మండల ప్రజలకు అభివృద్ధి పదంలో దూసుకెళ్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందుకున్న ప్రతి ఒక్కరూ సంతోషంగా ఇల్లు నిర్మించుకొని వాళ్ళ కళలను సహకారం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మందడపు ఉపేంద్రయ్య, జిల్లా కమిటి సభ్యులు మాదాల శ్రీనివాస్, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు రామారావు, మాజీ గుర్రం వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము నరసింహారావు, బుర్ర శ్రీనివాస్, నాయిని వెంకటేశ్వర్లు, వెల్పుల అంజి, మల్లెల ఉపేందర్ , టిడిపి హరికృష్ణ తదితరులు ఉన్నారు.బి

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు వడ్లమూడి వీరమ్మ ఇల్లు శంకుస్థాపన

పాలేరు, జులై 07 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోనాయిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో పాలేరు నియోజకవర్గ క్యాంప్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి దీవెనలతో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్న శాఖమూరి రమేష్ కోడలి గోవిందరావు కృషి తో కోనాయిగూడెం ఇందిరమ్మ కమిటీ ఆశీస్సులతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు వడ్లమూడి వీరమ్మ ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కోనాయిగూడెం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానిత కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా సురేష్ నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి, మాజీ సర్పంచ్ తురక పాపయ్య,మాజీ సర్పంచ్ పెంటమల పుల్లమ్మ, మాజీ వైస్ సర్పంచ్ వడ్లమూడి



నరసయ్య, కొమ్మినేని విజయబాబు, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రద్యుమ్నాచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్ళెం శేషిరెడ్డి, సామాజిక సేవకురాలు నల్ల గట్ల ప్రమీల, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు వడ్లమూడి ప్రియాంక, వడ్లమూడి వెంకటేశ్వర్లు, వడ్లమూడి ప్రసాద్ రావు, వడ్లమూడి గురవయ్య, వడ్లమూడి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం రేగళ్ల గుత్తికొయ గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం





**- అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్**
**- మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి**
**- ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు,కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ కరకగూడెం జులై 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో రేగళ్ల గుత్తికోయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ పాల్గొన్నారు.మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే చిన్న పిల్లలకు పలకలు,పుస్తకాలతో పాటు, మహిళలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను కూడా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు.గ్రామంలోని పొలం పనులకు వెళ్లే మహిళలకు వర్షాకాలం ఇబ్బంది కలగకుండా ప్లాస్టిక్ రైన్ కోట్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు,కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు,పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ పోటీలకు ఎంపికైన 73 సంవత్సరాల క్రీడాకారుడు

### - జిల్లా పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి.



భద్రాచలం జూలై 7(నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన డివి శంకర్రావుమరియు మహంతి వెంకటకృష్ణాజి ఆగస్టు నెలలో 2 నుంచి 7వరకు కేరళలో జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనారు. డివి శంకర్రావు స్టేట్ బ్యాంకులో ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తుండగా 2012లో గుండెకు బైపాస్ సర్జరీ జరిగింది. 2013లో 61వ ఏట రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత గ్రౌండ్ కి వెళ్లి వాకింగ్ చేస్తూ, ఆసనాలు వేస్తూ ఉండేవాడు. 2025 ఫిబ్రవరి నెలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో జాయిన్ అవ్వడం జరిగింది.పవర్ లిఫ్టింగ్ లో జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించి మే నెలలో హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించడం జరిగింది ఆరు నెలల అనతి కాలంలోనే కేరళలో ఆగస్టు 2 నుంచి 7 వరకు జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ ఎంపికైన క్రీడాకారునికి ఉదయం 2 గంటల పాటు శిక్షణా మరియు సాయంత్రం 2 గంటల పాటు శిక్షణ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి ఆధ్వర్యంలో మరియు హెల్త్ కు సంబంధించిన మరియు డైట్ ప్లాన్ కు సంబంధించిన అన్ని సలహాలు సూచనలు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మరియు తనకు కోచింగ్ కు సపోర్టుగా శోభన్ నాయక్, మరియు మహంతి వెంకటకృష్ణాజి లను ఇంకా తనకు సపోర్ట్ చేస్తున్న వాకర్స్ అందరికీ కూడా ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం




భద్రాచలం జూలై 7 ( నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శ్రామిక వర్గ ప్రజల ప్రయోజనాలను కాలరాస్తున్న నరేంద్ర మోడీని గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన సిపిఎం కార్యాలయం నందు జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్), బి ఆర్ ఎస్ పార్టీలతోపాటు సిఐటియు,ఐఎన్టీయూసీ, ఏఐటియుసి, ఐద్వా, మొదలగు ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలు అవలంబిస్తూ శ్రామిక వర్గ ప్రయోజనాలను కాల రాస్తున్నారని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకురావడం జరుగుతుందని, అందులో భాగంగానే ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 నుండి 12 గంటలు పని విధానాన్ని తీసుకురావడందుర్మార్గమైనటువంటి చర్యని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ కాలంలో పేదరికం పెరిగిందని, ధరలు ఆకాశాన్ని అంటాయని, నిరుద్యోగం, అసమానతలు పెరిగాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ పట్టణ కార్యదర్శి మా రెడ్డి శివాజీ, బిఆర్ఎస్ పట్టణ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కెచ్చల కల్పన, సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, ఐ ఎన్ టి యు సి పట్టణ నాయకులు మాధవరావు.. ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ కంభంమెట్టు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, లు మాట్లాడుతూ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రభుత్వ కుమార్ జై ప్రేమ్ కుమార్ కె సీతామహాలక్ష్మి, సి.పి.ఐ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, శోభన్ బాబు, చంటి, ఉమాదేవి, ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి,పూర్ణ, గౌతమి,సుబ్బలక్ష్మి సిఐటియు నాయకులు వై వెంకట రామారావు, నాగరాజు, అజయ్ కుమార్, భూపేంద్ర,పెయింటర్ వర్కర్ సీనియర్ నాయకులు జాకీ, రాడ్ బెండింగ్ నాయకులు రాజబాబు, బిల్డింగ్ వర్కర్ సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరం అనేది బ్రతుకు భరోసాకు సుదర్శన చక్రం .డా. కృష్ణ చైతన్య స్వామి

### - గిరిపుత్రులకు కొండంత అండగా..శ్రీనృసింహా సేవా వాహిని సంస్థ.





భద్రాచలం జులై 7 (నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం:మన్యం లో అనేక సేవలు చేస్తున్న నృసింహా సేవా వాహిని సంస్థ గత కొన్ని సంవత్సరాలనుండి గిరిపుత్రులకు కొండంత అందగా నిలుస్తూ పేద బిడ్డలకు అక్షర జ్ఞానాన్ని అందిస్తున్నది. ప్రతి సంవత్సరం విద్యావికాసం అనే కార్యక్రమం ద్వారా కొన్ని వేల మంది చిన్నారులకు నోట్ బుక్స్ తో పాటు బ్యాగు లు ఇతర స్టేషనరి కిట్లు చేసి మన్యంలో పేద బిడ్డలకు ఓ వరం లా సేవలందిస్తున్నది శ్రీనృసింహ సేవా వాహిని. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ మన్యం లో అనేక గ్రామాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని పేదరికం రూపుమాపే సాధనం విద్య అని విద్యతోనే అభివృద్ధి ఉంటుందనే సంకల్పం తో దారితెన్ను లేని మారు మూల పల్లెల్లో ఈ విద్యా సంవత్సరం సుమారు 1500 మంది చిన్నారులకు ఈ బ్యాగుల కిట్లను అందజేశామని అన్నారు. సోమవారం,చర్ల మండలం లోని బూరుగుపాడు, చింతగుప్ప, ఆర్ కొత్తగూడెం గ్రామాలతో పాటు దుమ్ముగూడెం మండలం కొత్తదుమ్ముగూడెం లో సైతం చిన్నారులకు సోమవారం బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మేము సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తున్నామని మేము చేస్తున్న సేవలు కనీసం ఒక్క కుటుంబం లో వెలుగులు నింపినా అని చాలని, ఇలా ప్రతి కుటుంబం లో మార్పులు వస్తే జన్మనిచ్చిన నేలకు సేవలు చేశామనే మా సంకల్పం నెరవేరుతుందని కేవలం విద్య ద్వారానే పురోగతి ఉ ంటుందని ఒక పేదవాన్ని ఉన్నతునిగా చేసే సాధనం విద్య మాత్రమే నని అన్నారు.సమాజ సేవే లక్ష్యం గా సాగుతున్న మా సేవా ప్రపంచం లో ఎంతో మంది ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తూ తరిస్తున్నారని నిజంగా హరిజన గిరిజన పల్లెల్లో ప్రతినిత్యం శ్రీనృసింహ భక్త కుటుంబం చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు.ఇంత చక్కని సేవలు మన్యం లో అందిస్తున్న సంస్థ సభ్యులకు మన్యం బిడ్డలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డి ఈ ఆఫీస్ ముందు ధర్నాకు దిగుతాం బేతాళపాడు ప్రజలు రైతులు

### - విద్యుత్ కోతలతో విసిగిన బేతాళ పాడు ప్రజలు



జూలై 7 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామానికి చెందిన గ్రామప్రజలు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విద్యుత్ సమస్యలపై ఆందోళనకు దిగి విద్యుత్ సబ్స్టేషన్ ముట్టడించి తమ నిరసనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుంది తెలియడం లేదు రాత్రిపూట కరెంటు చాలాసార్లు కోత గురవుతుందని ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు నిద్ర పోకుండా దోమలు విజృంభించి ఇబ్బందులకు గురి అవుతున్నారని లైన్ మాన్ లకు ఎన్నిసార్లు ఫోన్లో విన్నవించుకున్న వారు పట్టించుకోవడంలేదని వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇదే పరిస్థితి కొనసాగితే డి ఈ ఆఫీస్ దగ్గర ధర్నాకు దిగుతామని హెచ్చరించారు సుమారు ఈ కార్యక్రమానికి దాదాపు 100 మంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి..





### -కాలువలో మురుగును తొలగించాలి..
### బ్లీచింగ్ చేయించాలి..
### - శిధిలావస్థలో ఉన్న ఇండ్లకు నోటీసులు ఇవ్వాలి..
### - సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 7 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అతిపెద్ద గ్రామపంచాయతీ సమితి సింగారం లో డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని, డ్రైనేజీలో పేరుకుపోయిన మురుగును తొలగించాలని, వెంటనే బ్లీచింగ్ చేయించి ప్రజలను విష జ్వరాల నుండి ప్రాణాలు కాపాడాలని సిపిఎం డిమాండ్ చేసింది సోమవారం సమితిసింగారం పంచాయతీ పరిధిలోని సిపిఎం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కామ్రేడ్ వెన్నమల్ల జార్జి స్తూపం నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు సీనియర్ నాయకులు కొడిశాల రాములు మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్టల నాగమణి మాట్లాడుతూ సమితి సింగారం పంచాయతీ మురికి కుపంగా మారిందన్నారు పంచాయతీలో ఖాళీ ఇళ్ల, ఇళ్ల స్థలాలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లు లో పందులకు, దోమలకు ఆవాసాలుగా మారాయన్నారు డెంగ్యూ మలేరియా దోమలు పెరిగిపోయానీ అన్నారు ప్రజలు విష జ్వరాల బారినపడి ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు పంచాయతీలో సిసి రోడ్లును కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా నిర్మించారన్నారు వీధులలో రోడ్లను శాస్త్రీయంగా నిర్మించకపోవడంతో డ్రైనేజీ నీరు ఇళ్లల్లోకి వస్తున్నాయని అన్నారు కొన్ని ప్రాంతాలలో సీసీ రోడ్లు కింది భాగంలో ఉండడంతో మురుగనీరు రోడ్లపై నిలుస్తుందని అన్నారు దీని కారణంగా ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు గ్రామపంచాయతీ రోడ్డు నుండి శ్రీ శ్రీ నగర్ వరకు విపరీతమైన మురుగు కాలువలలో పేరుకు పోయిందన్నారు అశోక్ నగర్ రాజీవ్ గాంధీ నగర్ కాలేజీ వెనుక భాగంలో చెత్త తీయకపోవడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు విద్యానగర్ కాలనీలో శిశు మందిరం అడ్డంగా నిర్మాణం చేపట్టడంతో రోడ్డుపైన నీళ్లు ఆగి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు అంతర్గత రోడ్లు చెత్త చదారంతో అస్తవ్యస్తంగా ఉన్నది అన్నారు వెంటనే డ్రైనేజీలను శు భ్రపరచాలని, యుద్ధ ప్రాతిపదికన చెత్తను తొలగించాలని బ్లీచింగ్ చేయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల వెంకన్న నాయకులు దొడ్డి నిర్మల ఆలవాల కమలమ్మ వెన్నమల్ల విజయ పద్మ ముత్యాలు గుర్రం నరసయ్య యాటల ఎల్లయ్య కుంభ బాబు నైనారపు నాగేశ్వరరావు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బాధలు తీర్చడమే మా ప్రభుత్వ బాధ్యత..



పాలేరు, జూలై 07 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వ 19 నెలల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వం లో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారు.బిఆర్ఎస్ నాయకుల కు ఛాలెంజ్ చేస్తున్నాం 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన చూడండి,19 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూడండి.పదేళ్ల కాలంలో నలభై వేల ఇళ్ళు కట్టియ్యలేక పోయింది బిఆర్ఎస్.ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది.ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తుంది.ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇంటి బిల్లు లబ్ధిదారుల ఖాతాలో వేస్తుంది ప్రభుత్వం.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 35 వేల టన్నుల బియ్యం ఇస్తే ఈనాటి ప్రభుత్వం ప్రతి నెల రెండు లక్షల టన్నుల బియ్యాన్ని ప్రతి రేషన్ కార్డు దారులకుఇస్తుంది.అభివృద్ధి సంక్షేమం లో గత ప్రభుత్వం ఎక్కడ, మెమెక్కడ ఉన్నామో చూడండిభద్రాచలం రామునికి 100 కోట్లు ఇస్తానని చెప్పి అటు వైపు చూడని వ్యక్తి కేసీఆర్.మొదటిసారి రాముణ్ణి దర్శించుకుని 50 కోట్లు ఇస్తామని చెప్పి 30 కోట్లు వెంటనే శాంక్షన్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.సీతారామ ప్రాజెక్టుకు 10 వేల కోట్లు ఖర్చుపెట్టి పది ఎకరాలకు నీరు ఇవ్వలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్లు ఖర్చు పెట్టి లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వబోతున్నాం.పది సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనకు,19 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం.అభివృద్ధి, సంక్షేమం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది.రుణమాఫీ, రైతు భరోసా,సన్నదాన్యం కు బోనస్,హాస్టల్ విద్యార్థులకు వసతులు లాంటి కార్యక్రమలు ఎన్నో చేపట్టింది ప్రభుత్వం.రానున్న గ్రామపంచాయతీ, మున్సిపల్, ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్నింటిలో గెలుస్తాం.బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని మాత్రమే ఈరోజు ప్రజలు చర్చించుకుంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పండుగ వాతావరణం కనిపిస్తుంది.

# రూయ్యడీ పీరిలను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

తలమడుగు జులై 07( నిజం చెపుతాం ప్రతినిధి ): మొహర్రం పండగ ని పురస్కరించుకొని సోమవారం రాష్ట్రము లోనే పెరుగవించిన తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో నిర్వహించిన మొహర్రం ఉత్సవాల పండుగకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరు అయ్యారు జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు డప్పులతో ఆహ్వానించి స్వాగతం పలకడం జరిగింది అక్కడ గల పీరీల గురించి క్లుప్తంగా తెలుసుకున్నారు అదే విధంగా రుయ్యాడి పీర్ల మహిమలను కలెక్టర్ కొనియాడారు అనంత హస్సేన్ హుసేలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం గ్రామానికి చెందిన పలు సమస్యలను మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి కలెక్టర్ విన్నవించగా వాటికి సానుకూలంగా స్పందించారు కలెక్టర్ వీరి వెంట ఎమర్వో



రాజ్ మోహన్ ఎంపీడీఓ శేఖర్ ఇతర అధికారులు నాయకులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

# జన్నారంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జన్నారం,జులై 07,(నిజం చెపుతాం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతి కోసం 30 సంవత్సరాల పోరాటం చేసి విజయం సాధించిన ఘనుడు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అని అన్నారు.అన్ని వర్గాల ప్రజల కోసం పోరాటం చేసిన వీరుడి అని అందుకోసమే పద్మ శ్రీ వరించింది అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద చిన్నయ్య మాదిగ,మామిడి పెల్లి ఇంద్రయ్య ,ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి జంగం రవి మాదిగ, మంద రాజేష్,శ్రీ పెల్లి జగన్ మాదిగ, బచ్చల కృష్ణ మాదిగ,ప్రశాంత్ మాదిగ,ముల్కల రమేష్ మాదిగ, రాహుల్ మాదిగ,ప్రవీణ్ మాదిగ,శేఖర్ మాదిగ, కమలాకర్ మాదిగ,ఈర్నాల గంగన్న తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 07 (నిజం చెపుతాం) ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్క రించాలని సూచించారు. భూభారతి చట్ట అమలుపై తహసీల్దార్లు కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. జూలై 9న జిల్లా కేంద్రంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, న్యాయనిపుణులు పాల్గొని చట్ట విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. అంతేకాక, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ దినోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరు 11వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల పనులకు శ్రీకారం



ఆలేరు జూలై 7 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మునిసిపల్ పరిధిలోని 11వ వార్డులో సోమవారం నాడు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన రెండు కొత్త ఇండ్ల పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి.ఇప్పటి వరకూ ఈ వార్డులో మొత్తం 20 ఇండ్ల పనులు ప్రారంభించబడ్డాయని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా 11వ వార్డు ప్రజలు ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కు ధన్యవాదాలు తెలిపారు.ప్రతిరోజూ ప్రజల మధ్య ఉండి,వారి అభివృద్ధికి కృషి చేస్తూ,నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునే కలను నిజం చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల కు సేవలు అమూల్యమైనవని కొనియాడారు.ప్రజాప్రతినిధుల పట్ల తమ నమ్మకాన్ని చూపుతూ,రాబోయే ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లు మరియు చైర్మన్ పదవులను గెలిపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఎ.ఏజాస్,జూకంటి సంపత్,మల్లెల శ్రీకాంత్,బండారి వెంకటేష్,గరికపాటి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్వ కొలను సతీష్ జన్మదిన సందర్భంగా ఉచిత కంటి వైద్య శిభిరం





**- 100 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 07(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు కల్వకొలను సతీష్ బట్ జన్మదిన వేడుకలు యువ భారత్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫీనిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ సౌజన్యంతో 100 మందికి ఉచిత కంటి పరీక్షలు చేయగా 30 మంది కి కంటి శుక్ల ఆపరేషన్ కోసం గుర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...శరీరంలోని అన్ని భాగాలలో కండ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కంటి చూపు మందగిస్తే ఒకరిపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలా కాకుండా కంటి సమస్యలు ఏర్పడిన వెంటనే వైద్యులను సంప్రదించి చూపును కాపాడుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరం లో 100 మంది పాల్గొనగా 30 మందికి కంటి సమస్యలను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను హైదరాబాద్ శంకర హాస్పిటల్ తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది యువ భారత్ యూత్ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 07 (నిజం చెపుతాం) జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాం కేంద్రాన్ని నెలవారీ సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని అన్ని రిజిస్టర్లు, భద్రతా ప్రమాణాలను ఆమె సమీక్షించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో గోదాం భద్రత నిరంతరంగా కొనసాగించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు అనంతరం గోదాం ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్, సిబ్బంది రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా విస్తరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జులై 07 (నిజం చెపుతాం) గత ప్రభుత్వంలో భువనగిరి మున్సిపాలిటీ లోని ప్రధాన రహదారిని పట్టణ అభివృద్ధిలో భాగంగా సుమారు 29 కోట్లు నిధులతో డివైడర్, నూతన సెంట్రల్ విద్యుత్ టవర్ ఇరు వైపులా 50 పిట్లు విస్తరించారు. విస్తరణతో పాటు ప్రధాన చౌరస్తాలైన అంబేద్కర్ చౌరస్తా,జగదేకపూర్ చౌరస్తాలో సర్కిల్ వంద ఫీట్ల రోడ్డు విస్తరణ చేసి మహనీయుల విగ్రహాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మధ్యలో ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని చెప్పి నేటి వరకు పాలకులు అధికారులు విస్మరించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో భువనగిరి నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రణాళిక సిద్ధం చేసి నిధులు మంజూరు చేశారు. అభివృద్ధికి ఆమడ దూరంలో నేటికీ అమలు కాక పాలకుల నిర్లక్ష్యం వల్ల యధావిధిగా అంబేద్కర్ చౌరస్తా ఇరుకుగా మారింది. ఇటీవల భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ నరసింహ జిల్లా కలెక్టర్ అంబేద్కర్ చౌరస్తాను సందర్శించిన సంగతి విధితమే.ఎమ్మెల్యే అంబేద్కర్ చౌరస్తా ను అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీకి దళిత సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అయినప్పటికీ ఒక అడుగు ముందు పడడం లేదు కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడితో పనులు ఆలస్యానికి అభివృద్ధికి నోచుకోవడం లేదు.దీంతో దళిత సంఘాల ప్రతినిధులు పలుమార్లు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గతంలో మున్సిపల్ కమిషనర్లకు అంబేద్కర్ చౌరస్తా విస్తరణ చేపట్టాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సెంటర్లో నిలవాలని డిమాండ్ చేసినప్పటికీని అధికారులు పట్టించుకోవడం లేదని నేటికీ వరకు చౌరస్తా అభివృద్ధి పనులు ప్రారంభం కావడం లేదు. ఇప్పటికైనా ప్రజా పాలనలో మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వినాయక చౌరస్తాలో సర్కిల్ ఏర్పాటు చేసి నూతనంగా ప్రధాన రహదారి మధ్యలో నెలకొల్పాలని దళిత సంఘాల నాయకుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సంఘం కన్వీనర్ బర్రె సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు అంబేద్కర్ చౌరస్తా విస్తరణ పనులు చేపట్టాలని వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాను విస్తరించి మహనీయుని విగ్రహం మధ్యలో నెలకొల్పి అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఈ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. విస్తరణ పనులు చేపట్టకుంటే దళిత సంఘాలతో కలిసి చౌరస్తా అభివృద్ధి కోసం పోరాటానికి వెనుకాడేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బర్ల సత్తయ్య,నల్ల కృష్ణా, పల్లెర్ల వెంకటేశం,రమేష్, వెంకటేష్,యాదగిరి,బర్ల ఈదయ్య,రాజు,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో రైతులకు తప్పని యూరియా తిప్పలు



లోకేశ్వరం, జూలై 07 ( నిజం చెపుతాం) లోకేశ్వర మండల కేంద్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ఆఫీస్ వద్ద సోమవారం యూరియా పంపిణీ చేశారు. అయితే ఈ సమాచారం అందిన రైతన్నలు ప్రొద్దున్నే ఆఫీస్ వద్దకు చేరుకున్నారు. పొద్దున్నుండి క్యూ లైన్ లో నిలబడలేక తమ తమ చెప్పులను క్యూ లైన్ లో ఉంచారు.సుమారు 10 గంటల సమయంలో అధికారులు వచ్చి యూరియా టోకెన్లను రైతులకు పంపిణీ చేశారు. యూరియా కోసం తమకు ఒక రోజు సమయం వృధా అవుతుందని అయినా కొందరికి యూరియా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా సరిపడా యూరియా ఉంచగలరని రైతులు కోరుతున్నారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి...



లోకేశ్వరం, జులై 07 ( నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని గడ్ చాంద గ్రామానికి చెందిన ఎర్రోళ్ల భోజన్న గొర్రెలపై ఆదివారం రాత్రి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 15 గొర్రెలు చనిపోగా, ఇంకా కొన్ని గొర్రెలు గాయాల పాలయ్యాయి. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని భోజన్న తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి గడ్ చాంద, బామ్ని మరియు పిప్రి గ్రామలలో కుక్కల దాడి లో వందల గోర్రెలు చనిపోగా దాదాపు పదిమంది గొర్రె కాపరులకు నష్టం వచ్చింది. ఈ విషయంపై వార్తలు ప్రచురించిన అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు ఈ కుక్కలపై తగు చర్యలు తీసుకోవాలని గొర్రె కాపరులు అధికారులను కోరారు.

# ఆత్మగౌరవం కోసం ఉద్భవించిన దండోరా





**- సామజిక ఉద్యమాల పితామహుడు**

**- సమాజహితుడు మంద కృష్ణ మాదిగ**

**- గ్రామ గ్రామాన రేపరేపలడిన యమ్ఆర్ పియస్ జెండాలు**

**- 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం గుర్తు చేసుకున్న జిల్లా ఉపాధ్యక్షులు గోంటిముక్కుల ప్రేమేందర్ ఇతర నాయకులు**

తలమడుగు జులై 07( నిజం చెపుతాం ప్రతినిధి ) : దళితుల ఆత్మగౌరవ హక్కుల కోసం ఉద్భవించిన ఉద్యమమే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దండోరా ఉద్యమం అని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధక్షులు ప్రేమేందర్ మాదిగ అన్నారు సోమవారం మంద కృష్ణమాదిగ జన్మ దినాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు మండల కేంద్రం తో పాటు ఖోడదు దేవాపూర్ ఇతర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ప్రేమేందర్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం అసమానతలు రూపుమాపుటకు ఆత్మగౌరవ హక్కుల ను నినదీస్తూ దండోరా ఉద్యమం ఏర్పాటైందన్నారు దళితుల్లోని ఉపకులాల ప్రజల హక్కుల కోసం ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సంవత్సరాలు ఉద్యమ స్ఫూర్తి తో జాతి ఆకాంక్ష వర్గీకరణ ను సాధించిన విజయనీకి గుర్తు గా నిర్వహించుకోవడం జరుగుతుంది అని ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటేనే సిగ్గుపడే రోజుల నుంచి నేటి సమాజంలో మాదిగ కులం అని గర్వంగా చెప్పుకునే స్థాయికి రావడం వెనుక మంద కృష్ణ మాదిగ అనేక కన్నీటి ధారలు దాగి ఉన్నాయని ఒక్క కులానికే ఎమ్మార్పీఎస్ పరిమితం కాకుండా సామజిక హితం కోరి వృద్ధుల వితంతువుల దివ్యాంగుల చిన్నారుల సమస్యలపై ఉద్యమించిన ఏకైక ఉద్యమం దండోరా ఏకైక నాయకుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు ఈ కార్యక్రమం లో నాయకులు సుద్దాల శివ కుమార్ గణేష్ గంగ మల్లేష్ దత్తాత్రి తోట గంగన్న సంగర్తి నారాయణ సుద్దాల గంగన్న రవి ఆనంద్ సత్యనారాయణ సంతోష్ శంకర్ శివ్వక్క దేవమ్మ బాగిర్త గంగమ్మ అరేపెల్లి గంగన్న మామిడి సత్యనారాయణ ప్రశాంత్ రమాకాంత్ సతీష్ అభిషేక్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# హరిత హారం కార్యక్రమం చేపట్టి పది సంవత్సరాలు పూర్తి...!

**- మొక్కలు నాటిన బిఆర్ఎస్ నాయకులు**



వేములవాడ,జులై 07,(నిజం చెపుతాం)వేములవాడ మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు మాట్లాడుతూ హరిత హారం పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని హరిత హారం గుర్తుగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది పర్యావరణ పరిరక్షణ కోసం కేసిఆర్ పల్లెలు పట్టణాలు అని తేడా లేకుండా రాష్ట్ర మంతటా కోట్ల మొక్కలు నాటి తెలంగాణ అంతటా పచ్చదనాన్ని తీసుకువచ్చారు మొక్కలు నాటితేనే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయి మరియు బావి తరాలకు కూడా మంచి ఆక్సిజన్ అందించవచ్చు అని వారు తెలిపారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటి వరకు ఎక్కడ కూడా మొక్కలు నాటలేదు నర్సరీల్లో ఎక్కడి మొక్కలు అక్కడే ఉన్నాయి అందుకే మేము గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ఎక్కడ చిన్న మంచి కార్యక్రమం జరిగిన అందులో పాల్గొని వారితో కలిసి హరిత సేన టీమ్ వారు మొక్కలు నటిపిస్తున్నారు ఇది మంచి పరిణయం ఇలాగే మేము కూడా ఏదైనా సందర్భంలో కాని మా వంతుగా హరిత హారం గుర్తు చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి కేసిఆర్ కి కానుకగా అందిస్తాం అని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుల క్రాంతి కుమార్ వసల శ్రీనివాస్ ,సిరిగిరి చెందు ,గోపు గణేష్ ,బియ్యాల ప్రమోద్ మరియు గ్రీన్ హరిత సేన జిల్లా జిల్లా ఇంచార్జి కమల్ గౌడ్ ,వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి నీరటీ కుమార్ టౌన్ ఇన్చార్జి సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**- విద్యాశాఖ మంత్రిని నియమించాలి:**
**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 7, ( నిజం చెపుతాం) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి 8,158 కోట్ల రూపాయల పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల దగ్గర నుండి కాలేజ్ యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు కట్టాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తూ పెండింగ్ ఫీజులను బలవంతపు వసూలు చేస్తున్నారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం మీద ఏమాత్రం ప్రేమ లేదని వారు అన్నారు. రాష్ట్రంలో 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్ల కోసం కాలేజ్ చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కొన్ని కళాశాలలో ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రినీ నియమించక పోవడం సిగ్గుచేటని అలాగే విద్యారంగంలో అనేక సమస్యలతో సతమత మవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోవడం లేదని విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన జిల్లా కమిటీ సభ్యులు శివ, రాకేష్ నాయకులు దినేష్, జశ్వంత్, వినయ్, అరుణ్, శివ సాయి, మధు, అక్షయ, మనీషా, రుచిత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచాలి

**- జులై 9వ తారీకున సమ్మెకు మిడ్ డే మీల్స్ కార్మికులందరూ సిద్ధం కండి**
**- జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్**



చందుర్తి జూలై 7(నిజం న్యూస్):సోమవారం రోజున చందుర్తి ఎంఈఓ గారికి ఆల్ ఇండియా మిడ్ డే మీల్స్ కార్మికుల జులై 9న సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్నం భోజన కార్మికులకు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న జీతం 600 రూపాయలు ఈ 600 రూపాయలతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో ప్రధానమంత్రి సమాధానం చెప్పాలని ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ..... మధ్యాహ్న భోజన కార్మికులకు కేంద్ర ప్రభుత్వం 600 రూపాయలు జీతం చెల్లిస్తుంది కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాల నిండిన మధ్యాహ్న భోజన కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ గా నాలుగు లక్షల ఇవ్వాలని నిత్యవసర సరుకులు ధరలను పెంచి ... ఒక విద్యార్థికి 30 రూపాయల ఖర్చు అవుతుంది ప్రభుత్వం చెల్లించేది ఏడు రూపాయలు, ఇలా కోడిగుడ్డుకు ప్రభుత్వం ఆరు రూపాయలు చెల్లిస్తుంది. మార్కెట్లో ఏడు రూపాయల నుండి 8 రూపాయలకు దొరుకుతుంది కోడిగుడ్లు ప్రభుత్వమే చెల్లించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినటువంటి 10000 జీతాన్ని వెంటనే అమలు చేయాలని జులై 9 తారీఖున జరిగే ఆల్ ఇండియా మిడ్ డే మీల్స్ కార్మికుల ఒక్కరోజు సమ్మెను జయప్రదం చేయాలని వంటలు బంద్ చేసి ఉదయం 10 గంటలకు సిరిసిల్లకు చేరుకోవాలని మండలంలోని కార్మికులకు పిలుపు ఇవ్వడం జరుగుతుంది. సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మా యొక్క సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్టు 10వ తారీఖు నుండి రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెకు వెళతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం... నాణ్యమైన ఫుడ్డు పెట్టాలని, మెను ప్రకారంగా అందివ్వాలని, మెనూ ప్రకారంగా చార్జీలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు విజయ, ఉపాధ్యక్షురాలు లింగంపల్లి లక్ష్మి, రేణుక, కొమరవ్వ, గడ్డం మల్లవ్వ, నరసవ్వ, రాజవ్వ, లావణ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ 25 రోజుల హుండీ ఆదాయం

**- రూ.1 కోటి,99 లక్షల,84 వేల,960 రూపాయలు.**
**- (1,99,84,960 రూపాయలు)**
**మిశ్రమ బంగారం: 188 గ్రాముల 000 మిల్లి గ్రాములు**
**మిశ్రమ వెండి: 14 కిలోల 300 గ్రాములు**



వేములవాడ,జులై 07,(నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సోమవారం రోజున హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారిహొరాధా బాయిహొ ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హెూమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితిహొహొవారు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి



వేములవాడ,జులై 07,(నిజం చెపుతాం)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడెమొక్కులు చెల్లించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించారు.ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎన్ .రాజేందర్, గొట్టం గిరి ఆలయ సిబ్బందిహెూన్నారు.

# వనపర్తి లో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు





**- మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితాలు- భావితరాలకు బంగారు బాటలు**
**- గద్వాల కృష్ణ ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 07 (నిజం చెపుతాం)నేడు జిల్లా కేంద్ర సమీపంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవ వేడుకలు మరియు ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో హాస్పిటల్ లోని మూడు వార్డుల్లో మరియు పిల్లల వార్డులో ప్రస్తుతి అయినా స్త్రీలకు ఆపిల్స్ మరియు ఆరెంజెస్ పంపిణీ చేశారు. అనంతరం కృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారుకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గద్వాల కృష్ణ ఎం.ఈ.ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, మాన్యశ్రీ మందకృష్ణ మాది జన్మ ధన్యమైందని, ఎందుకంటే తాను 31 సంవత్సరాలుగా ఎస్సీల్లో ఉన్నటువంటి 59 కులాలకు సమాన న్యాయము చేకూర్చుటకు,రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై తన నిరంతర ఉద్యమాల ద్వారా ఒత్తిడి పెంచి ఎస్సీలలో వర్గీకరణ సాధించాడని, తద్వారా అత్యధికంగా ఉన్నటువంటి మాదిగలకు 15% రిజర్వేషన్లలో 9% సాధించాడు. ఎస్సీ/ ఎస్టి ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు జీవోను సాధించడం ద్వారా ఈనాడు అనేక మంది ఎస్సీ / ఎస్టీ ఉద్యోగులు గజిటెడ్ ఉద్యోగులు గా పదోన్నతులు పొందారని, వికలాంగులు, వృద్ధులు వితంతువుల కు పెన్షన్లు 500 నుండి నేడు 2000 నుండి 4000 వరకు పొందుతున్నారు, అదేవిధంగా ఈ సమాజంలో ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలతో పాటు బడుగు బలహీన,మైనార్టీ వర్గాలకు" ఆరోగ్యశ్రీ పథకం" సాధించుట ద్వారా ఆరోగ్య భద్రత కల్పించారని కొనియాడారు, రానున్న రోజుల్లో కూడా పేదల సంక్షేమమే లక్ష్యంగా మందకృష్ణ మాది చేస్తారని ఆకాంక్షించారు.పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టరు బి. బంగారయ్య, కేశపాగ కేశవులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, సిరీన్ కుమార్ ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జ్ గా ఎంపికైన సంకెపల్లి జాహ్నవికి సన్మానం



వేములవాడ, జులై 07,(నిజం చెబుతాం) వేములవాడ పట్టణం నుండి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సంకేపల్లి జాహ్నవికి వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. దీనికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్ మాట్లాడుతూ వేములవాడ బార్ అసోసియేషన్ నుండి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వేములవాడ బార్ అసోసియేషన్ నుండి ఎన్నికైనందుకు మీఅందరి ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఇలాగే ఆసక్తి ఉన్న జూనియర్, సీనియర్ న్యాయవాదులకు మీ బార్ అసోసియేషన్ నుండి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. న్యాయవాదులకు ఎలాంటి సందేహాలు సలహాలు కావాలన్నా భయపడ కుండా సంప్రదిస్తే తగిన సలహాలు సూచనలు ఇస్తానన్నారు. జాహ్నవి జవహర్ లాల్ నెహ్రూ విద్యాసంస్థలలో శిశు నుండి డిగ్రీ వరకు ఎంతో కష్టపడి చదివి లా పూర్తి చేసి జూనియర్ సివిల్ జడ్జిగా సెలక్ట్ అయిన జాహ్నవిని ఆదర్శంగా తీసుకొని బాగా ప్రిపేర్ అయి జడ్జిలుగా, పీపీలుగా ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శి, గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

**- ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారి పర్యవేక్షకులు రమణ రావు**
**- అడ్మిషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలి**



వేములవాడ, జులై 07, (నిజం చెపుతాం)వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారి పర్యవేక్షకులు రమణ రావు విచ్చేసి అడ్మిషన్స్ పైన సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ అందరితో సమావేశం ఏర్పాటు చేసి అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా కళాశాలలో చేర్పించాలని ఉన్నత చదువులు విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులకు ప్రేరణ కల్పించారు ఈ సమావేశంలో సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ ఉన్నత అధికారి వై శ్రీనివాస్ సార్ వేములవాడ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ శర్మ జిల్లాలోని అన్ని కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంటర్మీడి%జ%యట్ బోర్డు సంబంధించిన పర్యవేక్షకులను ప్రిన్సిపల్స్ అధ్యాపకులు ఘనంగా సన్మానించారు

# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 07 (నిజం చెపుతాం)సోమవారం గోపాల్పేట మండలం బుద్ధారం గండి వద్దగల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రూ. 13.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మునుపెన్నడూ లేని విధంగా నేడు విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పంపిణీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అనేక అంశాలను నేర్చుకోవచ్చునని ఉన్నత చదువుపై దృష్టి సారించి కన్న తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో టీజీఈ డబ్ల్యు ఐ డి సిఈ రామచంద్రం,వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భిక్షాటన చేసే చిన్నారులకు మంత్రి లోకేశ్ అండ...

వీధుల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఇద్దరు నిరుపేద చిన్నారుల జీవితాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొత్త వెలుగులు నింపారు. చదువుకోవాలన్న వారి ఆకాంక్షను నెరవేరుస్తూ, వారికి నెల్లూరులోని ప్రతిష్టాత్మక వీఆర్ హైస్కూల్లో అడ్మిషన్ కల్పించి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే, సోమవారం నెల్లూరులోని వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, గత శనివారం తమను పాఠశాలలో చేర్పించాలని కమిషనర్ను కోరిన సీహెచ్ పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారుల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్, ఆ చిన్నారులిద్దరికీ అదే పాఠశాలలో అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయించారు. వారి అడ్మిషన్ ఫారాలను స్వయంగా పాఠశాల ఏవీఓ వెంకటరమణకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, “ఈ చిన్నారుల విద్యాభ్యాసానికి పూర్తిగా అండగా ఉంటాను. వారు కష్టపడి చదువుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలి” అని ఆకాంక్షించారు.

# నిరుద్యోగ యువత (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్- తెలంగాణా) ను సద్వినియోగం చేసుకోవాలి





**- స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 07 (నిజం చెపుతాం)సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డి ఈ ఈ టి ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్ తో కలిసి డిట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ చదువుకున్న యువత తమ చదువు, నైపుణ్యానికి సంబంధించిన ఉద్యోగం ఎక్కడ దొరుకుతుందో తెలియక నిరుద్యోగులుగా మిగిలిపోతుంటారని, అదే సమయంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యవంతులు ఎక్కడున్నారో వెతికి పట్టుకోవడంలో వారికి ఇబ్బందులు ఉంటాయన్నారు. అందువల్లనే ఈ సమస్యను తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగికి, పారిశ్రామిక వేత్తలకు మధ్య వారధిగా ఎ.ఐ. సాంకేతికతతో డి ఈ ఈ టి ను రూపొందించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువత అందరూ డి ఈ ఈ టి లో లాగిన్ అయి గుర్తింపు కార్డు పొందాలని తద్వారా రానున్న 5 సంవత్సరాల్లో వనపర్తి జిల్లాలోని 10 వేల మందికి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ద్వారా, రాష్ట్రంలోని యువతకు ఎటువంటి ఖర్చు లేకుండా వారి ఉపాదిని పెంపొందించడం ద్వారా వారిని శక్తివంతం చేయడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్–తెలంగాణ ను తీసుకువచ్చిందన్నారు. ఈ వినూత్న ఏ ఐ ఆధారిత ఆన్లైన్ ప్లాట్ఫారమ్ ఉద్యోగార్థులకు మరియు యజమానులకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తుంది. యువత యొక్క ప్రత్యేక నైపుణ్యాలకు అనుగుణంగా జాబ్ మ్యాచింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది. డి ఈ ఈ టి రెజ్యూమ్ ల తయారీలో ఉద్యోగార్థులకు మార్గనిర్దేశం చేస్తుంది. డి ఈ ఈ టి ఉద్యోగార్థుల విద్యా ప్రయాణాల ఆధారంగా ఉద్యోగ అవకాశాల కోసం నోటిఫికేషన్లను అందిస్తుంది. అదనంగా, ఇది అందుబాటులో ఉన్న ఇంటర్న్ షిప్లు మరియు అప్రెంటిస్షిప్ అవకాశాలను హైలైట్ చేస్తుంది. యువకులు వారి రంగాలలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం సులభం చేస్తుంది. డి ఈ ఈ టి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది మరియు జాబ్ మేళాలను సమర్థవంతంగా నిర్వహించడాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణలో ఒక శక్తివంతమైన ఉద్యోగ మార్కెట్ ను సృష్టిస్తుంది. యువత నైపుణ్యాలను పెంపొందించుకొనుట డి ఈ ఈ టి ఉద్యోగ అవకాశాలతో వ్యక్తులను కనెక్ట్ చేయడమే కాకుండా నైపుణ్య అభివృద్ధికి విలువైన వనరులను కూడా అందిస్తుంది. నైపుణ్య అంతరాలను ట్రాక్ చేయడంలో ప్లాట్ఫారమ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది నైపుణ్య శిక్షణా కోర్సుల సమగ్ర వివరాలను అందించడానికి ఉద్యోగార్థులకు సహాయపడుతుంది మరియు పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా వారి సామర్థ్యాలను అప్గ్రేడ్ చేయడానికి వినియోగదారులకు సహాయపడుతుంది. డి ఈ ఈ టి ప్లాట్ఫారమ్ వెబ్సైట్, ఆండ్రాయిడ్ మరియు ఐఎస్ఓ అప్లికేషన్ల ద్వారా యాక్సెస్ చేయవచ్చు. ఎన్రోల్మెంట్, జాబ్ పోస్టింగ్లు, జాబ్ అలర్టు, హెచ్ ఆర్ లతో చాట్ చేయడం మరియు ఇంటర్వ్యూలు వంటి ఇతర ఫీచర్లతో సహా ప్రక్రియ అంతటా ఉద్యోగ అన్వేషకులకు మరియు యజమానులకు ప్లాట్ఫారమ్ వలె సహాయం చేస్తుంది. డి ఈ ఈ టి ద్వారా, తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యం కలిగిన, ఉపాధి కల్పించగల మరియు డైనమిక్ వర్క్ ఫోర్సును ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. డి ఈ ఈ టీ ని సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన అధికారులను అంటే పరిశ్రమల శాఖ, సాంకేతిక విద్యాశాఖ, కళాశాల విద్యాశాఖ, ఉపాధి %ు%శిక్షణ విభాగం, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జసహకారంతో డి ఈ ఈ టి వింగ్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారి జ్యోతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్, టాస్క్ మేనేజర్ సిరాజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలను అభివృద్ధి చేసుకుందాం





**- సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 07 (నిజం చెపుతాం)రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో 22 లక్షల రూపాయలతో అదేవిధంగా రేవల్లి మండల కేంద్రంలో 38 లక్షల రూపాయలతో పి ఎ సి నిధుల నుంచి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సును సోమవారం వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మన పల్లెలను మనమే అభివృద్ధి చేసుకుందామని ఈ క్రమంలోనే నాగపూర్ రేవల్లి మండల కేంద్రాల్లో నిర్మించిన దుకాణ సముదాయాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు మండల తహసిల్దార్ లక్ష్మీదేవి ఎంపీడీవో నరసింహ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శీల రెడ్డి రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు సురేష్ గౌడ్ నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరమ్మాయిలు అదృశ్యం...

**- కాలనీవాసుల్లో భయాందోళనలు**



జడ్చర్ల జులై 7, (నిజం చెపుతాం)ఒకేరోజు ఇద్దరమ్మాయిలు మిస్సింగ్ అయిన ఘటన జడ్చర్లలో చోటు చేసుకుంది పోలీసుల కథనం ప్రకారం బురెడిపల్లి పరిధిలోని బృందావన కాలనీకి చెందిన దీపిక అమెజాన్ అనే ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తుంది విధులకు హాజరయ్యేందుకు ఆదివారం జడ్చర్ల న్యూ బస్టాండ్ నుంచి షాద్నగర్ కు బయలుదేరింది కానీ యువతి విధులకు హాజరు కాకపోవడంతో యువతి తల్లిదండ్రులు జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అలాగే జడ్చర్లలోని గౌరీ శంకర్ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని వనజ ఆదివారం రాత్రి నుంచి కనిపించడం లేదు తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లి రాగా యువతి కనిపించకపోవడం తో ఆందోళన చెందారు ఇవాళ ఇద్దరి యువతుల తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పట్టణ సిఐ కమలాకర్ కేసు దర్యాప్తు చేస్తామన్నారు

# గార్ల లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం.



గార్ల: జులై 7: నిజం న్యూస్:- గార్ల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మరియు మండల హెడ్ క్వార్టర్ లో గార్ల లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దూడపంగు శ్రీనివాసరావు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని, మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో మొదలైన ఎమ్మార్పీఎస్ దేశవ్యాప్తంగా న్యాయమైన డిమాండ్ గా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశం ప్రపంచానికి తెలిసిందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు తెలుపుతూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# పోలేపల్లి అక్రమాలపై ఎమ్మెల్యే సీరియస్...

**- డిపిఓ నిర్లక్ష్యంపై అనిరుధ్ రెడ్డి ఆగ్రహం.**
**- గ్రామస్తుల నిరసనకు స్పందించిన ఎమ్మెల్యే.**
**- తక్షణం చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ కు ఫోన్**



జడ్చర్ల జులై 7 (నిజం చెపుతాం) పోలేపల్లి పంచాయతీలో జరిగిన రూ. 1.73 కోట్ల నిధులు దుర్వినియోగంపై తక్షణం చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయంలో డిపిఓ నిర్లక్ష్యం పట్ల ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. డిపిఓ నిర్లక్ష్యం కారణంగానే పోలేపల్లి అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరుగు తో%శీ%దని అభిప్రాయపడ్డారు. జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన అక్రమాలు నిధుల దుర్వినియోగంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం ఈ విషయంగా డి ఎల్ పి ఓ తో అధికారులు విచారణ జరిపించడం తో పోలేపల్లి పంచాయతీలో రూ. 1.73 కోట్ల మేరకు నిధులు దుర్వినియోగం అయ్యాయని స్పష్టమైంది. దీనికి సర్పంచ్ జనంపల్లి చేతన రెడ్డి, అప్పట్లో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి ఈ అక్రమాలకు పాల్పడ్డారని డివిల్పిఓ నివేదిక ఇవ్వడం అందరికీ తెలిసిందే. అయితే ఇది జరిగిన కొన్ని నెలలు కావస్తున్న డిపిఓ ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. డి ఎల్ పి ఓ విచారణలో అక్రమాలు జరిగాయంటూ స్పష్టమైన నివేదిక ఇచ్చినప్పటికీ ఈ అంశాన్ని మరోసారి విచారించాలంటూ డీఆర్డిఎ పిడి, పిఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జడ్చర్ల ఎంపీడీవో లతో త్రిమెన్ కమిటీని ఏర్పాటు చేయడం, ఆ కమిటీ తమ విచారణను పూర్తి చేసి 3 నెలలు కావొస్తున్న నివేదికను సమర్పించకపోవడం పట్ల అనిరుధ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే పోలేపల్లి గ్రామస్తులు సోమవారం నిరసన దీక్షలు ప్రారంభించి నిధుల దుర్వినియోగంపై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఈ విషయంగా స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో ఫోన్ లో మాట్లాడి పోలేపల్లి అక్రమాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. డిపిఓ నిర్లక్ష్యం కారణంగానే అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం ఆలస్యం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కమిటీ నివేదికను తెప్పించుకొని రూ. 1.73 కోట్లు అక్రమాలకు పాల్పడిన వారి నుండి ఆ మొత్తాన్ని రికవరీ చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయం గురించి వెంటనే చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి కలెక్టర్ హామీ ఇచ్చారు.

# బడి పిల్లలకి ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జులై 7: బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు రావాలంటే బడిబాట కార్యక్రమం తో పాటుగా ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత నెలలో కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో భాగంగా విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేని కారణంగా సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఇప్పటికైనా ఈ విషయం పట్ల ప్రభుత్వం స్పందించకుంటే రానున్న రోజులలో బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ మరియు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించేంతవరకు వివిధ రకాల కార్యక్రమాలతో ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొజ్జ పెల్లి మహర్షి మరియు నాయకులు పుల్ల అశోక్ పాల్గొన్నారు.

# జూలై 15 లోపు ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి..



రామగుండం జూలై 7 (నిజం న్యూస్)జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలై 15 లోపు,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ,మానిటరింగ్ కమిటీ ఎస్సీ,ఎస్టీ పిఓఆర్/పిఓఎ యాక్ట్ 1989 పెద్దపెల్లి జిల్లా నందు క్యాటగిరి ఎఫ్ నందు 5 అనధికార సభ్యుల ఎస్సీ ఎస్టీ చెందిన వారు సభ్యత్వం కొరకు,క్యాటగిరి జి నందు ముగ్గురు నాన్ అఫీషియల్ సభ్యులు స్వచ్ఛంద సేవ సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీలు కాకుండా ఉన్న జిల్లా పెద్దపెల్లి జిల్లాకు చెందిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు. ఆసక్తిగల ఎస్సీ,ఎస్టీ చెందిన అభ్యర్థులు సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్ లు, ఫోటోలు స్వచ్ఛంద సేవ సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో జులై 15 సాయంత్రం 5 గంటలకు జిల్లా షెడ్యూల్ కులంలో అభివృద్ధి అధికారి కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని,ఈ కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి పారితోషకాలు ఉండవని,కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతి పత్రం





రామగుండం ఆర్ సి, జూలై 7,(నిజం న్యూస్) ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో..సింగరేణి సంస్థలు అన్ని విభాగాలలో సుమారు 35 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలు వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారు.సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టి చట్టబద్ధమైన హక్కులు సౌకర్యాలు అమలయ్యే విధంగా సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి తీసుకురావాలనీ అమలయ విధంగా చర్యలు చేపట్టాలి.కోల్ ఇండియాలో జనవరి 2013 నుండి హై పవర్ వేతనాలు సింగరేణిలో అమలు చేయాలని,ఫ్యాక్టరీ యాక్ట్ ప్రకారం రామగుండంలో ని ఎన్ టీ పి సి లాంటి,పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ సర్వీస్ పే,లివ్వులు,పండగ సెలవులు,ఓ టీ చేస్తే డబల్ మాస్టర్,క్యాంటీన్ అలవెన్స్,డస్ట్ అలవెన్స్, ట్రావెలింగ్ అలవెన్స్, స్పెషల్ అలవెన్స్ లాంటివి అమలు అవుతున్నాయి.సింగరేణిలో కూడా..కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయాలని,కార్మికులతో పాటు కార్మికుని కుటుంబానికి కూడా ఉచిత వైద్యం సౌకర్యం కల్పించాలని,ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని, మైన్స్ ఏరియాలో క్యాంటీన్ సౌకర్యం పూర్తిస్థాయిలో కనిపించాలి,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు వేతనాలు పెంచాలని, హామీలు అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో.. తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామికి,ఆర్ కే గార్డెన్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఐ రాజేశం,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఈ నరేష్,చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ,బి అశోక్,ఎస్ ప్రసాద్,ఎల్ల రవికుమార్.తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలం యాత్ర బస్సు ప్రయాణం ఈ రోజే..



రామగుండం జులై 7, (నిజం న్యూస్) గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణంకాణిపాకం,అరుణాచలం, జోగులాంబ,గోల్డెన్ టెంపుల్ వీక్షించే యాత్రికులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు. మంగళవారం,ఈ బస్సు ప్రారంభమవుతుందన్నారు. ఆసక్తిగల భక్తులు బుకింగ్ కోసం 7013504982 ను సంప్రదించాలని కోరారు.ఈ యాత్రకు రాజధాని ఏ సి బస్సు సమకూర్చామన్నారు. ఛార్జీలు పెద్దలకు 5,900 రూ.పిల్లలకు 4,900 గా నిర్ణయించామన్నారు.

# లంబాడ ప్రభుత్వ ఉద్యోగస్తులు రెండు లోకల్ సెలవు దినాలు వాడుకోవచ్చు



మహబూబాబాద్,జులై, 7,టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్ ) రేపు జిల్లా వ్యాప్తంగా సిత్ల పండుగ సందర్భంగా లంబాడి ఉద్యోగస్తులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి ఉన్న ఆప్షను ప్రకారంగా రెండు లోకల్ సెలవు దినాలను వాడుకునే అవకాశం ఉన్నందున ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించాలని, కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది.ప్రతి ఉద్యోగి తన సంవత్సరంలో కచ్చితంగా రెండు లోకల్ సెలవు దినాలను వాడుకోవచ్చని కాబట్టి రేపు మన లంబాడి ఉద్యోగస్తులు కచ్చితంగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఇట్టి విషయంలో పై ఉన్నతాధికారులు ఎటువంటి ఒత్తిడిలు చేయవద్దని ఇట్టి ప్రభుత్వాన్ని కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ దీనిపై పరిశీల చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు అజ్మీరా శ్రీనివాస్కునూసూత్ దేవేందర్ భీమా తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నర్సరీ ప్రారంభించిన యజమాని లక్ష్మణ్



నిజం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):శ్రీ వెంకట దుర్గా నర్సరీ పెట్టడం జరిగిందని నర్సరీ యజమాని లక్ష్మణ్ పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో నూతనంగా శ్రీ వెంకట దుర్గా నర్సరీ పెట్టడం జరిగిందని, పలువురు వాతావరణ కాలుష్య రహిత మొక్కలు నాటి,ఆ సంస్థ ప్రయోజనాలకు శ్రీకారం చుట్టాలని, యజమాని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరకుదురులో శ్రీ వెంకట దుర్గా నర్సరీ నూతనంగా పెట్టడం జరిగిందని, ఈ నర్సరీలో పూలు మొక్కలు, ఫూట్స్ మొక్కలు, అన్నీ కూడా హోల్సేల్ రేట్లకే అమ్మడం జరుగుతుందని, అన్ని రకాల పూల మొక్కలు, అన్ని రకాల ఫ్రూట్స్ మొక్కలు అన్ని రకాల మొక్కలు అమ్మడం జరుగుతుందని, కావున మండల గ్రామ ప్రజలందరూ వచ్చి కాలుష్య రహిత సమాజం కోసం,మొక్కలు నాటాలని, వారు పేర్కొన్నారు.

# దేశానికే తలమానికంగా సుపరిపాలన ఏకైక లక్ష్యం



**- ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**

బాపట్ల (నిజం చెపుతాం) కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని బాపట్ల పట్టణంలోని 27, 28,29వార్డులలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు.కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు దృష్టికి తీసుకువచ్చారు ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం







**- నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు**
**- విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం**
**- లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు**
**- జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం**
**- పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**
**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
**- ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు**
**- గిరిజన ప్రాంతంలో నకిలీ పదం వినిపిస్తే సహించేది లేదు**
**- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 7(నిజం చెపుతాం)నకిలీ విత్తనాలతో రైతులు మోసపో వద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థచైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడిఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ రాజ్యం ద్వారా రైతులకు అన్ని సంక్షేమ ఫలాలను అందజేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు సహకరించకపోయిన అప్పులు తీర్చుతూనే నూతన పథకాలను. ప్రవేశపెడుతున్నామని, జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, ఇది చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించ్చారని హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లారీల సమస్య అధికమైందని సమస్య పరిష్కారం కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తో చర్చించడం జరిగిందని, అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలువురు మోసానికి గురి చేస్తారని తెలిపారు. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని పిలుపు నిచ్చారు. 2019 సంవత్సరంలో రైతులు 2 వేల ఎకరాల మిర్చి పంట కోల్పోగా గత పాలకులు ఏ మాత్రం పట్టించుకోకుండా నేడు తాము చేస్తున్న పని తనాన్ని జీర్ణించుకోని కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను రైతులను ఎవరు మోసం చేసిన నష్టపరిహారం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇది రైతులు సాధించిన విజయం అని, ఐదారు నెలలుగా ఈ సమస్య పై పోరాట ఫలితం అని అన్నారు. మల్టీనేషనల్ కంపెనీలతో ఫైట్ చేసి నష్టపరిహారం చెల్లించేలా చూశాం అన్నారు.చాలా కష్టపడి పనిచేశారని కలెక్టర్ దివాకర టి.ఎస్.ని అభినందిచారు.ఐదారు కంపెనీల వారందరిని ఒప్పించి నష్టపరిహారం చెల్లించేలా చేశామని, సీడ్ రైతులు కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమతులు ఉన్న కంపెనీలతోనే ఒప్పందాలు చేసుకుని కలిసి పనిచేయాలని అన్నారు. నష్టపోయి ఏ ఒక్క రైతు సూసైడ్ చేసుకోవద్దనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక స్కీమ్ లు తెస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, భరోసా, సన్నాలకు బోనస్ లాంటివి తెచ్చిందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దనీ రైతులని మోసం చేసి ఆర్గనైజర్లు బాగా సంపాదించుకున్నారని తెలిపారు. రైతులను మోసం చేసే ఆర్గనైజర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని అన్నారు. ఆర్గనైజర్లు రైతులకు డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు రాసుకున్నారని, అలాంటి దందాలు ఇక మానుకోండి లేదంటే బాగోదనీ హెచ్చరించారు.ఇది ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, మంత్రి తుమ్మలకు ఈ ప్రాంతం పై పూర్తి అవగాహన ఉందని,ఇక్కడ ఆయన చాలా అభివృద్ధి పనులు చేశారనీ కొనియాడారు. ట్రైబల్ ఎమ్మెల్యేలంతా సీఎం ను కలిసి మా ప్రాంతంలో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరితే అదనంగా మంజూరు చేశారని అన్నారుఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ విత్తనం పై రైతుకు హక్కు ఉంటుందని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న వెన్నుముక లాంటి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం అదనంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పలు మండలాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల కమిటీ నియమించి దేశంలోనే మొదటిసారిగా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, విత్తనాలకు బండగారం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు మరికాంతి భవాణి, రాములు నాయక్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కె.వి. నర్సింహా రెడ్డి, మాజి ఎంఎల్సి బాల సాని లక్ష్మీనారాయణ, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం చేయండి..







రామగుండం జూలై 7, (నిజం న్యూస్) సింగరేణి జేఏసీ నాయకుల పిలుపుకేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను సింగరేణి లో జయప్రదం చేయాలని జేఏసీ సంఘాల నాయకులు కార్మికులకు పిలుపు నిచ్చారు.సోమవారం ఉదయం జిడికె 11వ ఇంక్లైన్ లో నిర్వహించిన గేట్ మీటింగ్ లో సింగరేణి జేఏసీ నాయకులు సీతారామయ్య, సదానందం,మెండే శ్రీనివాస్,వడ్డేపల్లి శంకర్ లు మాట్లాడుతూ...దేశంలోని కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చేందుకు బిజేపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని వారు ఆరోపించారు.ఈ నేపథ్యంలోనే 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా సవరించిందని వారు ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన కోడ్లు అమల్లోకి వస్తే భవిష్యత్తులో కార్మిక హక్కులన్నీ కాలరాయపడతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో..జూలై 9న జరిగే సమ్మెను సంఘటితంగా జయప్రదం చేసి,కేంద్రానికి కార్మికుల సత్తాను చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఒక్కరోజు సమ్మెతో కేంద్రం దిగి రాని యెడల,కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. ఏఐటియుసి జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు ఆధ్వర్యంలో..జరిగిన ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు మడ్డి ఎల్లా గౌడ్,అరెల్లి పోషం, ఎం.ఎ.గౌస్,నాయిని శంకర్,యాస శ్రీనివాస్, నరేష్,సంపత్,జాన్ కెనడి,సతీష్, రాజమౌళి,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం కృషి...

**- మంత్రి కొల్లు రవీంద్ర**





మచిలీపట్నం, జూలై 7,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.రాష్ట్రంలో నిరుపేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.పేదరిక నిర్మూలనకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి కొల్లు రవీంద్ర పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలోని ప్రజలతో సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పేదరికం లేని రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో మార్పులు తీసుకు వస్తున్నట్లు చెప్పారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ విషయంలో నిజమైన లబ్దిదారులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.చేనేత,కలంకారీ రంగంలో పనిచేసే వారికి ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా వుంటుందని అన్నారు.అలాగే గోల్డ్ కవరింగ్ రంగంలో పనిచేసే వారిని సైతం ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలందరికీ మంచినీటి సరఫరా చేసేవిధంగా ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.ఇకపోతే పట్టణంలో మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు.మొక్కలను నాటడం కాదని,వాటిని సంరక్షించాల్సిన భాధ్యత ప్రజలు తీసుకోవాలని కోరారు.ఈసందర్భంగా 45వ డివిజన్లు మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్,మహమ్మద్ ఇలియాస్ పాషా,బచ్చుల అనిల్,లోగిసెట్టి వెంకట స్వామి,గొపు స త్య నా రా య ణ , ఉ య్యూ రు సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ జన్మదిన వేడుకలు

**- మండలంలో పలు గ్రామాల్లో మందకృష్ణ జన్మదిన వేడుకలు**



పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్ )జూన్ 7 పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ 60 వ జన్మదినోత్సవం పురస్కరించుకుని అలాగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా కొత్తపల్లి మండలంలో పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ యువత ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా అమీనాబాద్ గ్రామంలో నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోర్త రవి , ఎం.ఈ.ఎఫ్ జిల్లా ట్రెజరర్ సిద్ధాంతం బెన్ జాన్సన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నవచైతన్య యువజన సంఘం ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ విగ్రహాల కు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మందకృష్ణ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరపు ప్రసాద్ , ఏడిద మనీష్, ఏడిద కిరణ్ , ఏడిద దొరబాబు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగాఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**- ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు...**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై 7: - ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం వేడుకలను కాకినాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక నరసన్న నగర్ పాండురంగ స్వామి దేవాలయం ప్రక్కన గల కమ్యూనిటీ హాలులో పేదలకు ఉచిత వైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాబు జగజ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో దివంగత ఎమ్మార్పీఎస్ నేత కొండేపూడి శ్యాంబాబు స్ఫూర్తితో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మల్లి బాబు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ యువత సేవా కార్యక్రమాలు చేయడం డం అభినందనీయమన్నారు. ఉద్యమ నేత కొండేపూడి శ్యాంబాబు తనకు సుపరిచితుడని, నమ్మిన సిద్ధాంతం కొరకు అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. స్థానిక యువత ఆయన స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శ్యాంబాబు తనయుడు డాక్టర్ కొండేపూడి రాజాజీ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. వర్గీకరణ మందకృష్ణ సుదీర్ఘ పోరాటంతోనే సాధ్యమైందన్నారు. మందకృష్ణ పోరాటం దేశంలోని అన్ని కులాలకు ఆదర్శమని, తన తండ్రి శ్యాంబాబు తనయులుగా ఈ కార్యక్రమం చేయడం గర్వంగా ఉందన్నారు. ఎమ్మార్పీఎఎస్ పతాకం ఆవిష్కరించి, అభిమానులు కోలాహలం మధ్య కేకు కోసి సంబురాలు చేసుకున్నారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ పి దుర్గరాజు ఆధ్వర్యంలో రక్తసేకరణ జరుగగా ఉచిత వైద్య శిబిరంలో ఫిజిషియన్ డాక్టర్ రవి కిరణ్, అర్థోపెడిక్ డాక్టర్ రమేష్ చంద్ర, జిజిహెచ్ ఏఆర్ఎమ్ఓ డాక్టర్ యండమూరి లావణ్య, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎమ్ విశ్వనాధ్ గంగాధర్, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులు చేస్తే ఖబడ్దార్

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రతిపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా సంస్థలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేయగా, అక్రమ కట్టడాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. మీడియా సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేస్తున్నాయని, ఇది అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. మీడియా సంస్థలకు ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏబీఎన్ కార్యాలయానికి భద్రత కల్పించాలని బీజేవైఎం కార్యకర్తలకు సూచించినట్లు తెలిపారు.ఇకపై మీడియాపై గానీ, సామాన్య ప్రజలపై గానీ దాడులు చేస్తే ఊరుకునేది లేదని, వారి అంతు చూస్తామని హెచ్చరించారు. "మీడియా సంస్థలపై దాడులు చేస్తే ఖబడ్దార్... టీ న్యూస్ సంగతి చూస్తాం" అని బీఆర్ఎస్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవిస్తామని, తమపై తప్పుడు వార్తలు రాస్తే న్యాయపరంగానే ఎదుర్కొంటామని, దాడులు చేయబోమని స్పష్టం చేశారు.అదే సమయంలో, పాతబస్తీలోని సల్కం చెరువు భూమిలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ నిర్మించిన అక్రమ కాలేజీ

# ఒక వైపు అధునాతన భవనాలు అయినా రోడ్డుపైనే వాహనాలు

**- నిద్రావస్థలో పట్టణ ప్రణాళిక విభాగం**
**- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం**
**- రోడ్డు పైనే వాహనాల పార్కింగ్**

మచిలీపట్నం, జూలై 7,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నం కార్పొరేషన్ అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా పట్టణ ప్రణాళికా విభాగం పనితీరు అత్యంత ఘోరంగా వుందనీ ఆరోపిస్తున్నారు.అవినీతి కూ పంగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాస్తవంగా చెప్పాలంటే ప్రజల ఆగ్రహంలో,ఆరోపణల్లో ఎటువంటి తప్పు కనిపించదు.నిజాలు వున్నాయి కాబట్టే ప్రజలు తమ అసంతృప్తి బహిరంగానే వ్యక్తం చేస్తున్నారు.కానీ అవేమీ తమకు అంటవు,పట్టవు అన్నట్లు పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది వ్యవహరించటం సర్వ సాధారణం.కార్పొరేషన్ లో అన్ని విభాగాల్లో కంటే కాస్త ఎక్కువగా పట్టణ ప్రణాళికా విభాగం ప్రాధాన్యత వుంటుంది.ఎందుకంటే అత్యంత ప్రధానమైన నిర్మాణాలకు సంభందించి అనుమతులు ఇవ్వాలంటే ఈ విభాగం ప్రాధాన్యత అంతాఇంతా కాదు.అక్రమ నిర్మాణాలను నియంత్రించాల్సిన విభాగం ఇది.అంతే కాకుండా అనుమతులు లేని నిర్మాణాలను గుర్తించి దానికి సంబందించిన వారికి చట్టప్రకారం నోటీసులు ఇవ్వడం,అవసరం అయితే వాటిని నిర్మూలించడం చేస్తారు.కానీ బందరు పట్టణంలో అటువంటివి జరుగుతాయా అంటే కలలో కూడా ఊహించ లేమని ప్రజలు వ్యంగ్యంగా చెప్పుకుంటారు.అసమర్థతకు,అవినీతికి ప్రతిరూపమే పట్టణ ప్రణాళికా విభాగం అని ప్రజలు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు.రోడ్డు ప్రక్కన ఒక పేదవాడు చిన్న బడ్డీ కొట్టు పెట్టుకున్నా,చిన్నా పూరిగుడిసె వేసుకున్నా ఆఘ మేఘాల మీద వచ్చి వాలే కార్పొరేషన్ అధికారులు,సిబ్బంది పెద్దల జోలికి మాత్రం వెళ్ళరు సారి కదా కనీసం కన్నెత్తి చూడరని ప్రజలు ఎప్పటినుండో మొత్తుకుంటున్నదే.పట్టణంలో అక్రమ నిర్మాణాలు సంగతి అటుంచితే,ఇటీవల కాలంలో మచిలీపట్నంలో ప్రైవేటు ఆసుపత్రుల నిర్మాణాలు గతంలో కంటే ఊపందు కొన్నాయి. ఇది ఒకందుకు మంచిదే.అయితే సమస్య ఏమిటంటే తొలుత భావన నిర్మాణం చేసేముందు ఎవరు అయినా కూడా కార్పొరేషన్ లో ముందస్తు అనుమతులు తప్పని సరిగా పొందాలి.వాళ్ళు అనుమతి ఇచ్చిన తరువాత నిర్మాణాన్ని చేపట్టాలి.అది కూడా ప్లాన్ లో చూపించిన విధంగా వుండాలి.కానీ వాస్తవంగా అలా జరగటం లేదన్న ఆరోపణలు ఎప్పటి నుండో వున్నావే.ప్రైటు ఆసుపత్రులను అదునాతనంగా నిర్మిస్తున్నారు.విజయవాడ,గుంటూరు పట్టణాల్లో ప్రైవేటు ఆసుపత్రులు ఏ విధంగా వుంటున్నాయో ప్రస్తుతం బందరులో కూడా వాటిని తల తన్నే విధంగా ఆసుపత్రుల నిర్మాణాలు చేపడుతున్నారు.నిర్మాణాలు పూర్తి కాగానే వీటిని చూసి ప్రజలు సైతం అభినందించాల్సిందే.సమస్య ఏమిటంటే ఆసుపత్రులు అంటేనే పక్కా కమర్షియల్ క్రిందకు వస్తాయి.మరి కమర్షియల్ గా నిర్మాణం చేస్తే దానికి తప్పనిసరిగా వాహనాల పార్కింగ్ స్థలం వుండాలి.కానీ అటువంటిది ఏమి ప్రస్తుతం మచిలీపట్నంలో ఏమాత్రం కనిపించటం లేదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు పెద్దసంఖ్యలో వస్తున్నారు.ఇది సహజంగానే అన్ని పట్టణాల్లో వున్నదే.మరి వైద్యం కోసం వచ్చే రోగులు తమ వాహనాలను ఎక్కడ పెట్టుకోవాలి.అంటే సమాధానం కనిపించదు.ఆసుపత్రుల్లో పార్కికింగ్ స్థలం కనిపించదు కదా మరి. పార్కింగ్ స్థలాల్లో మెడికల్ షాపు,దానితో పాటు రోగులు కూర్చోవడానికి కుర్చీలు వుంటున్నాయి. దానితో ఆసుపరులకు వచ్చిన రోగులు తమ వాహనాలను రోడ్లు పైనే పార్కింగ్ చేసుకోవాల్సి వస్తోంది.సందుల్లో వుండే ఆసుపత్రులు కారణంగా ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని ప్రజలు మండి పడుతున్నారు.సందులు 20 అడుగులు,30 అడుగులకు మించి ఉండటం లేదు.దీని కారణంగా రోడ్లపై వాహనాలను నిలిపితే ఆయా రహదారులపై తిరిగే ప్రజలకు,వాహన దారులకు,స్థానికులకు పెద్ద తలనొప్పిగా మారింది.రోడ్లపై పార్కింగ్ చేస్తున్నారని కార్పొరేషన్ అధికారుల కు పిర్యాదు




చేసినా స్పందన కనిపించటం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భారీ భవనాలు కట్టుకొని పార్కింగ్ లేకుండా చేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు.కేవలం పట్టణ ప్రణాళికా విభాగం అధికారుల నిర్లక్ష్యమే అందుకు కారణమని ప్రజలు ధ్వజ మెత్తు తున్నారు.వీరి సహకారం లేనిదే ఈ విధంగా జరగదు కదా అని ప్రశ్నిస్తున్నారు.ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు వారి సౌకర్యం,స్వార్థం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని మండి పడుతున్నారు.ఈ విషయంలో కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమైక్య ఆంధ్రప్రదేశ్ సమావేశం

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ బ్యూరో( రామరాజు) జులై 7 :- శ్రీ సుందరపల్లి గోపాలకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ వారు ఈ రోజు తిరుపతి క్యాంప్ కు వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రుద్రకోటి సదాశివం ని వారి స్వగృహములో మర్యాద పూర్వకంగా కలసి నాయిబ్రాహ్మణ వృత్తిదారులు వాయిద్య కళాకారులు బ్యాండ్ వాయిద్య కళాకారుల యొక్క సమస్యలపై చర్చించడం జరిగింది అదేవిధంగా తిరుమలలో ఎంబీసీ గెస్ట్ హౌస్ లు మన మంగళి బావిని తీసివేసి అక్కడ భవనాలు నిర్మించిన కారణంగా మన కులానికి తిరుమలలో స్థలం కేటాయించవలసినదనీ మరియు అమరావతిలో లోగడ వాయిద్య కళాకారుల కోసం సంగీత పాఠశాల నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయిస్తూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో జి ఓ ఇవ్వడం జరిగిందని కావున కార్పొరేషన్ ద్వారా మరల ఒకసారి ప్రయత్నం చేయమని తెలియజేయడం జరిగింది అదేవిధంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ మొదలగువాటి గురించి చర్చించడం జరిగింది చైర్మన్ గారు సదరు విషయాలపై పూర్తి అవగాహనతో ఉన్నామని సానుకూలంగా స్పందించారు తదనంతరం చైర్మన్ గారిని దుశ్శాలువాతో సత్కరించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయిబ్రాహ్మణ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత వివాహ పరిచయ వేదిక కాకినాడ 2025 కరపత్రాన్ని ఆహ్వాన పత్రికను అందజేసి కాకినాడ సూర్య కళామందిరం లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసినదిగా ఆహ్వానించడం జరిగింది . వారు కూడా మా ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గోపాలకృష్ణ గారిని మీరు చేసే కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయని ఇదేవిధంగా మీరు నాయి బ్రాహ్మణ కులాన్నీ తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం చేసే కార్యక్రమాలు అన్నియు ప్రజలలోకి విరివిగా తీసుకు వెళ్ళాలనీ



తెలియజేస్తూ మా అధ్యక్షులు గోపాలకృష్ణ గారిని దుశ్శాలువాతో సత్కరించడం జరిగిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా సమాఖ్య అధ్యక్షులు నిమ్మలపల్లి భాస్కర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు చర్లోపల్లి శంకర్, అమర్ మొదలగువారు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- %++౧% లో సెక్యూరిటీ గార్డ్స్ కు జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలి....**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై,07: ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో యూనియన్ అధ్యక్షులు కె.వి.రామయ్య అధ్యక్షతన గేటు మీటింగ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, పెంచిన 10 గంటలు పని దినాలను ఉ పసంహరించుకోవాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు



మంజూరు చేయాలని, స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 9వ తేదీన కాకినాడ మెయిన్ రోడ్ లో హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగే ప్రదర్శనలో కార్మికులు, ఉద్యోగులు, ఉ పాధ్యాయులు, సంఘటిత, సంఘటన కార్మికులు పాల్గొవాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ కాంట్రాక్ట్ పరిధి మే నెల ఆఖరునకు పూర్తి అయినదని, జూన్ 1వ తేదీ నుండి కార్తికేయ సెక్యూరిటీ గార్డ్ కొత్త కాంట్రాక్ట్ వచ్చిందని ఆయన అన్నారు. రోజు రోజుకి పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా సెక్యూరిటీ గార్డ్స్ కు కాంట్రాక్టర్ జీవో ప్రకారంగా కనీస వేతనాలు అమలు చేయాలని, 18600 జీతం మంజూరు చేయాలని, రెండు జతలు యూనిఫామ్, షూస్ మంజూరు చేయాలని, సీయల్స్, వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలని ఆయన అన్నారు. జీవో ప్రకారంగా జీతాలు మంజూరు లేకుంటే ఉద్యమాలు చేపడుతామని ఆయన అన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారిని పర్మినెంట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ, మధు, జాన్ బాబు, రమణమ్మ, వెంకటేష్, కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్2.0 సమావేశం వేడుకగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ వెంకట మురళి**

బాపట్ల (నిజం చెపుతాం ) మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 సమావేశం పండుగ వాతావరణంలో వేడుకగా జరపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహణపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 సమావేశాన్ని జయప్రదంగా నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులకు ముందుగా సమాచారం పంపాలన్నారు. విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు గౌరవప్రదంగా వారిని ఆహ్వానించాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు అరికట్టడానికి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల జీవితాలను కాపాడటమే లక్ష్యం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,818 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. అందులో ఒకటి నుంచి 10వ తరగతి వరకు ఒక లక్ష, 59,108 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. విద్యార్థి మిత్ర బహుమానాలను అందుకున్న



విద్యార్థులంతా నూతన దుస్తులు ధరించి పాఠశాలకు హాజరు కావాలన్నారు. జూనియర్ కళాశాలలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. "ఏక్ పేడ్ మాకే నామ్"(అమ్మ పేరుతో ఒక మొక్క) విద్యార్థులు నాటేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. పాఠశాలల ప్రాంగణాలు లేదా ఇళ్ల వద్ద నాటే మొక్కల బాధ్యత విద్యార్థులదేనన్నారు. విద్యార్థులకు అవసరమైన మొక్కలు సిద్ధంగా ఉంచామని, మంగళవారం నాటికి నర్సరీల నుండి ఆయా మండలాలకు చేరుతాయన్నారు. వాటిని విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. తల్లికి వందనం పథకం కింద నగదు పంపిణీ ప్రక్రియ జిల్లాలో జరుగుతోందన్నారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ లో విద్యార్థుల ప్రగతి నివేదిక, హెల్త్ కార్డుల పంపిణీ చేపట్టాలన్నారు. షైనింగ్ స్టార్ అవార్డులు పొందిన విద్యార్థులు, పూర్వ విద్యార్థులను పిలిపించి వేదికపై మాట్లాడించాలన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేలా ఈ కార్యక్రమాన్ని సమర్థంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశాలలో ముందస్తుగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. పండుగ వాతావరణంలో సమావేశాలు నిర్వహించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో డిఈఓ పురుషోత్తం, ఎస్ఎస్సి ఏపీసి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, అటవీశాఖ అధికారి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో పలు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు....



భద్రాచలం జులై 7 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా పాత పూర్వ వైభవంగా తేవడానికి భూ సమస్య ఉండుటవలన దేవస్థానం అభివృద్ధి చేయడానికి జాప్యం జరిగిందని, దేవాలయం మాడవీధుల చుట్టూ ఉన్న ఇంటి యజమానులు సమ్మతించటం తో కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల చేయడంతో మాడవీధుల విస్తరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార మరియు చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారుసోమవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూ సేకరణ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న మాడ వీధుల ఇంటి యజమానులను ఒప్పించడానికి రెవెన్యూ యంత్రాంగం అహర్నిశలు శ్రమించి ఎంతో కృషి చేసిందని అన్నారు. అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, దేవస్థానం అభివృద్ధి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా 33 కోట్ల రూపాయలు విడుదల చేశారని, ఇంకా నాలుగు కుటుంబాలు మిగిలిపోయాయని ,వారికి కూడా నిధులు ఇప్పించి మాడవీధుల విస్తరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో చేసి దానికి సంబంధించిన ఫైలును సీఎం దృష్టికి తీసుకొని పోయి, దేవదాయ శాఖ ఆగమ పండితుల ప్రకారము దేవస్థానం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తామని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికి అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కు నష్టం జరగకుండా మాడవీధులలో నివాసం ఉన్న కుటుంబాలకు మంచి జరిగేలా వారికి ఇండ్లు ఇప్పిస్తామని, జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని మాడవీధుల యజమానులు కోరినట్లు తన దృష్టికి వచ్చిందని, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాని కి నా తరఫున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తానని అన్నారు. అంతకుముందు భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు వరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో కోటి 15 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు నిర్మాణం చేపట్టే శిలాఫలకాన్ని ఆయన శంకుస్థాపన చేసి, దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను పరిశీలించి మాడవీధుల పక్కన ఉన్న హోటల్లో జిల్లా అధికారులతో కలిసి టీ తాగుతూ కాసేపు సేద తీరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ జగదీష్ ప్రసాద్, పంచాయతీ రాజ్ ఈ ఈ సత్యనారాయణ, డి ఈ ఇర్ఫాన్, ఏఈ శ్రీరామ్, మిషన్ భగీరథ ఏఈఈ రాజారావు, జి పి ఈవో శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల వేదికగా 626 ఆర్జీలు...



కాకినాడ, జూలై 7 (నిజం ప్రతినిధి):ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషబీ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 627 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందివ్వాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకే విషయంపై మరల మరల దరఖాస్తులు వచ్చే అంశాలపట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను,(మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల, కళాశాలల యాజమాన్యాలతో ఈనెల 10న సమావేశాలు



కాకినాడ, జూలై 7 (నిజం ప్రతినిధి):జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ యాజమాన్యాలలోని పాఠశాలు, జూనియర్ కళాశాలు, సాంకేతిక విద్యా సంస్థలలో ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాలను విద్యా ఉత్సవంలా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండల అధికారుల, విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ కోర్టు హాలు నుండి నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండల అధికారుల, విద్యాశాఖ అధికారులతో ఈ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మెగా పిటియం-2.0 కార్యక్రమ నిర్వహణలో చేపట్టవలసిన చర్యలను వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పరస్పర అవగాహన, సహకారాలతో విద్య, వ్యక్తిత్వ పరంగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు, విద్యారంగంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పేందుకు పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం బృహత్తర స్థాయిలో నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 1260 ప్రభుత్వ , 596 ప్రయివేట్ , 20 ఎయిడెడ్ పాఠశాలలు వెరసి మొత్తం 1876 పాఠశాలన్నిటిలో చదువుతున్న 2,78,932 మంది విద్యార్థులు, అలాగే 141 ప్రభుత్వ, ప్రయివేట్ జూనియర్ కళాశాల్లోని 45,344 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంలో ఈ మెగా పిటియం-2.0 కార్యక్రమాలను ప్రభుత్వ నిర్ధేశాలకనుగుణంగా నిర్వహించనున్నామని ఆయన తెలియజేసారు. కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అన్ని పాఠశాలు, కళాశాలల్లో 9వ తేదీ నాటికే ప్రణాళికాబద్దంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, పేరెంట్-టీచర్ అసోసియేషన్లు, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఇందుకు అంశాల వారిగా అనుసరించాల్సిన ప్రత్యేక చెక్ లిస్టును కలెక్టర్ సూచించారు. మెగా పిటియం నిర్వహణ పర్యవేక్షణకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్ల ప్రగతిని సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అధికారులు ప్రజా ప్రతినిధులను, స్థానిక ప్రముఖులను ఆహ్వానించి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ఆహ్వానం, బడ్జెట్, కోనుగోళ్లు, పాఠశాల పరిశుభ్రత, సుందరీకరణ, పర్యావణ భద్రత, రెసెప్షన్, సిట్టింగ్ ఏర్పాట్లు, ప్రగతి నివేదిక తయారీ, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు, ఆహారం, త్రాగునీరు, క్రమశిక్షణ, పార్కింగ్, వైద్య సహాయం, గ్రీన్ పాస్ పోర్టు, డాక్యుమెంటేషన్, ఫొటో,వీడియో కవరేజి, తల్లికి వందనం, మీడియా కవరేజి ల కొరకు కమిటీలను ఏర్పాటు చేసి ఆయా విధులను అప్పగించాలని తెలిపారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులు అందరూ ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనేలా ఆహ్వానించి, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందించాలని, విద్యార్థి వికాశంపై వారికి వివరించాలన్నారు. అలాగే విద్యార్థుల హెల్త్ కార్డులను తల్లిదండ్రులకు చూపి, వారి పోషణ, ఆరోగ్య రక్షణ గురించి వారితో చర్చించాలన్నారు. మాదక ద్రవ్యాల వల్ల దుష్ప్రభావలు వివరించి, వాటి నుండి విద్యార్థులను దూరంగా ఉంచడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయల పాత్రలను తెలియజేయాలన్నారు. విద్య ప్రోత్సాహనికి, పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. గ్రీన్ పాస్ పోర్టు %-% అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం క్రింద ఆశక్తి కలిగిన విద్యార్థి ఇంటి దగ్గర గాని, పాఠశాలలో గాని, పబ్లిక్ స్థలంలో ఒక మొక్క నాటేందుకు అవసరమైన మొక్కలను మండల స్టాక్ పాయింట్ల నుండి ముందే సేకరించి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అమ్మపేరుతో మొక్క నాటి పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేసిన విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్ట్ జారీచేయాలని తెలిపారు. తల్లికి వందనం అంశం ద్వారా అమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించి, వారి తల్లులకు పువ్వులతో పాదాభివందన కార్యక్రమం నిర్వహించాలన్నారు. మెగా పిటియం 2.0 కార్యక్రమాలకు హాజరైయ్యే తల్లుల కొరకు ముగ్గులు పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి క్రీడలు, తండ్రులకు టగ్-ఆఫ్-వార్ పోటీలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలు, కళాశాలల్లో నిర్వహించిన మెగా పిటియం కార్యక్రమాలను ఫొటో, వీడియో డాక్యుమెంటేషన్ చేయాలని, కార్యక్రమం జరిగేపుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి, పిటిఏ సభ్యులు, అతిథుల చిత్రీకరణ 30 నుండి 40 సెకండ్ల లైవ్ వీడియోలను లీప్ యాప్ లోననీ పిటియం పోర్టల్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్ఓ జ. వెంకట్రావు, డిఈఓ పి. రమేష్, సమగ్ర శిక్ష ఏపిసి వేణుగోపాల్, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

# జూలై 9న నిర్వహించే సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన భవన కార్మిక జేఏసీ కన్వీనర్ బొడ్డు శివ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 7 (నిజం చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గ నాచారం డివిజన్ లోని కార్తికేయనగర్ అడ్డవద్ద భవన కార్మిక జేఏసీ ఆధ్వర్యం లో జూలై 9 న నిర్వహించే సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. భవన కార్మిక జేఏసీ కన్వీనర్ బొడ్డు శివ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సైజన్ శేఖర్ జేఏసీ సంస్థల ఫౌండర్ నల్లా రాధాకృష్ణ, హాజరవ్వగా అతిథులుగా మాజీ కౌన్సిలర్ రామ్ కోటేశ్వర రావు కనుకుంట్ల విజయ్ కుమార్, కరాటే శ్రీరామ్, టి రాజబాబు, గద్ద యుగేందర్, కొరపాక అంజి, వీరన్న, సైదులు, వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీతా 'రామ సాక్షిగా' కంకర దందా...







**- వంకర పనులకే.. ఆయన అండ 'దండలు' ...**
**- మండల కేంద్రంలో రెచ్చిపోతున్న కంకర మాఫియా**
**- నోబిల్.. నో పర్మిషన్...**
**- నాసిరకం కంకరతో నిలువు దోపిడీ**
**- ప్రభుత్వ పనులకు ఆ కంకరే...**
**- కాంట్రాక్టర్లకు వరం ... ఆయజమానికి ధనం**
**- మొద్దు నిద్రలో అధికారయంత్రాంగం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంగా సాగుతున్న సీతారామ ప్రాజెక్టు నిర్మాణం అక్రమార్కులకు వరంగామారింది. అనుమతులు లేకుండా మండల పరిధిలో సీతారామ ప్రాజెక్టు భూములనే అడ్డాగా మార్చుకొని ఓ అక్రమార్కుడు తన అక్రమా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారని,తక్షణమేఅధికారులు స్పందించి అనుమతి లేని క్రషర్మిల్లు పై చర్యలు చేపట్టాలని, సామాజిక సేవకులు, కర్నే బాబురావు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. యథేచ్ఛగా సీతారామ ప్రాజెక్టు కాలువల నుండి వచ్చిన రాళ్లను రాత్రికి రాత్రే క్రషర్ మిల్లులకు తరలించి నాసిరకం కంకరను తయారు చేస్తున్నారని, ఫారెస్ట్, రెవెన్యూ భూములని అడ్డాగా చేసుకొని క్రషర్ మిల్లులను ఏర్పాటు చేసిన ఓ బడా వ్యాపారి అక్రమంగా మైనింగ్ దందాకు తెర లేపారని ఆరోపించారు . ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ,మరోవైపుప్రభుత్వభముల్లోనే పాగా వేసి నాసిరకం కంకర ద్వారా నిలువుదోపిడీచేస్తున్నారన్నారు. అనుమతులు లేని క్రషర్ మిల్లు ఏర్పాట్లలో కొందరు అధికారుల హస్తం ఉందనే విమర్శలుజోరుగావినిపిస్తున్నాన్ రు. ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో వెలువడిన కంకర రాళ్లను లారీల ద్వారా దొంగచాటుగా తమ క్రషర్ మిల్లులకు తరలించి నాసిరక కంకరను తయారుచేసి, నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ అభివృద్ధి పనులను చేపట్టి కాంట్రాక్టర్లకు తక్కువ ధరకే విక్రయించి ఆ వ్యాపారి అనతికాలం లోని కోట్లకు పడగలెత్తారనిఆయనఆరోపించారు. నాసిరకంకంకర వినియోగంతో పలు ప్రభుత్వ భవనాలు, పలు సిసి రోడ్లు ప్రగుల్లు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా మైనింగ్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులు స్పందించి అక్రమ క్రషర్ మిల్లు పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.